జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
WARANGAL EDITION
వరంగల్ శనివారం 10 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 242 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35559

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 4:55 । చంద్రాస్తమయం: 4:16 తిథి: శుద్ధ త్రయోదశి ను. 3:40 వరకు, తదుపరి చతుర్దశి నక్షత్రం: మూల ఉ. 11:04 వరకు, తదుపరి పూర్వాషాఢ యోగం: వైధృతి రా. 12:22 వరకు, తదుపరి విష్కంభం కరణం: కౌలవ ఉ. 3:40 వరకు, తదుపరి గరజి తెల్ల. 4:37 వరకు, తదుపరి వణిజ

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో....
# బంగారు గౌరమ్మ ఉయ్యాలో....

## పూలవనంగా మారనున్న తెలంగాణ...



తెలంగాణ పల్లెల్లో బతుకమ్మ పండుగ సందడి...
నేటినుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం......



## పాఠశాల ఆరోగ్య, శ్రేయస్సు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

విద్యార్థులకు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



## యువత చదువుతో పాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**

యువత చదువుతోపాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు.నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో శుక్రవారం టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై న మంత్రి అన్ని స్టాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 142కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు.

## కన్నుల పండుగగా మహా దివ్య పడిపూజ మహోత్సవం

వైభవంగా అయ్యప్పస్వామి పల్లకిసేవా,అన్నప్రసాద వితరణ

వేంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని ఆలయానికి అందజేత



# పాఠశాల ఆరోగ్య, శ్రేయస్సు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## విద్యార్థులకు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక శ్రేయస్సుపై అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆరోగ్య, శ్రేయస్సు కార్యక్రమాన్ని ( ఎస్ హెచ్ డబ్ల్యు పి) సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కార్యక్రమ అమలు తీరుపై సమావేశం నిర్వహించి, సమీక్షించారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని మరో 21 జిల్లాలకు విస్తరించగా, అందులో జనగామ జిల్లా కూడా ఉందన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, శిక్షణ అనంతరం హెల్త్ అండ్ వెల్నెస్ అంబాసిడర్లుగా కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి వారం ఒక గంట పాటు విద్యార్థులకు ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళవారాన్ని ఆరోగ్యం, శ్రేయస్సు డేగా నిర్వహించి, నిర్దేశించిన 11 అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, కౌమార ఆరోగ్య క్లినిక్‌ల ద్వారా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగా, ధ్యానం, సురక్షిత తాగునీరు, రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమ వివరాలను ఎస్ హెచ్ డబ్ల్యు పి ఎంఐఎస్ మొబైల్ యాప్ లో నమోదు చేసి, నివేదికలను సమర్పించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ, విద్యార్థులకు క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఆరోగ్య సమస్యలున్న విద్యార్థులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడటం, కార్యక్రమ అమలును పర్యవేక్షించడం ద్వారా పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ వాణిశ్రీ, జీసీడీఓ గౌసియా బేగం, అన్ని మండలాల ఎంఈఓలు, ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థులు

### ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు




**వరంగల్ సిటీ, అక్టోబరు 09(ప్రజాజ్యోతి):** నగరంలోని 43వ డివిజన్ రంగశాయిపేట గణేష్‌నగర్‌లో గల అభ్యాస హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ ఆరు అడుగుల పెద్ద బతుకమ్మను ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం మా పాఠశాల ప్రధాన లక్ష్యం అని అన్నారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు కొంగుబంగారమని, బతుకమ్మను పేర్చడం ఒక కళ అని, వివిధ రకాల పూలతో అందంగా అలంకరించడం విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు దేశవిదేశాల్లోనూ గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. విద్యార్థులకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల సిబ్బందిని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, సీతజడ, బంతి, చామంతి, కట్ల, మందార తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించడం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తుందని తెలిపారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దడమే అభ్యాస హైస్కూల్ లక్ష్యమని పేర్కొన్నారు. రిటైర్డ్ పీడీ చీకటి సమ్మయ్య మాట్లాడుతూ అభ్యాస హైస్కూల్‌లో ఇంత ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థినులు ఉదయం నుంచే సంప్రదాయ దుస్తులు ధరించి, అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాఠశాలకు రావడం వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చిందని తెలిపారు. పాఠశాల ఇన్‌చార్జి కోల రాము మాట్లాడుతూ బతుకమ్మ ప్రకృతిని ఆరాధించే పండుగ అని, భక్తులను ఆశీర్వదించే తల్లిగా బతుకమ్మను తెలంగాణ ప్రజలు భావిస్తారని అన్నారు. ప్రతి పండుగ వెనుక ఉన్న సాంస్కృతిక, సామాజిక విలువలను విద్యార్థులకు తెలియజేయడం అభ్యాస హైస్కూల్ ఆనవాయితీ అని చెప్పారు. విద్యార్థులను సాంస్కృతికంగా, విద్యాపరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. విద్యార్థినులు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించి బహుమతులు అందజేసింది. ఈ కార్యక్రమంలో రజినీ, భారతి, సృజన, స్రవంతి, స్వాతి, కవిత, సుమయా, రజిత, ప్రణయ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇబహ ఇరామ్ వ్యాఖ్యాతగా వ్యవహరించి తన యాంకరింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు.

# ఆరోగ్యమైన మనసే.. ఆనందమైన జీవితానికి పునాది..

### సైకాలజిస్ట్ పోగు అశోక్



**వరంగల్ సిటీ, అక్టోబరు 09(ప్రజాజ్యోతి):** మనస్సు అనేది ఒక అద్భుతమైన ప్రపంచం అని ,అది ఎంత దృఢమైనదో, కొన్నిసార్లు అంత సున్నితమైనది అని అందుకే ఆరోగ్యమైన మనసే.. ఆనందమైన జీవితానికి పునాది అని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగు అశోక్ సూచిస్తున్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సైకాలజిస్ట్ పోగు అశోక్ సమాజంలోని ప్రతి పౌరునికి కొన్ని సూచనలు చేశారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, విఫలత, ఒంటరితనం, లేదా అనుకోని నష్టాలు మనిషిని మానసికంగా కుంగదీయవచ్చు. మానసిక సమస్యలనేవి ఏ రాత్రికి రాత్రో వచ్చేవి కావు. అవి మౌనంగా, నెమ్మదిగా మనసుని ఆవహించే నీడలు. మన దేశంలో శారీరక రుగ్మతలకు ఇచ్చే ప్రాధాన్యత మానసిక ఆరోగ్యానికి దక్కడం లేదు. మనస్తాపం చెందడం, డిప్రెషన్ (కుంగుబాటు) లేదా యాంగ్జైటీ (ఆందోళన) కి గురికావడం అనేది వ్యక్తిగత బలహీనత ఎంతమాత్రమూ కాదు. అది శారీరక జ్వరం లాంటి ఒక స్థితి మాత్రమే. మీ బాధను దాచుకోవడం వీరత్వం కాదు. మనసులోని భావాలను పంచుకోవడం ధైర్యానికి సంకేతం. మీ భావాలను వ్యక్తపరచడానికి సరైన వ్యక్తులను లేదా మానసిక నిపుణులను సైకాలజిస్టులను సంప్రదించడం బాధ్యతాయుతమైన అడుగు అని చెబుతున్నారు. మన చుట్టూ ఉన్నవారు తమ మనసు విప్పి మాట్లాడుతున్నప్పుడు వారిని విమర్శించకండి, హేళన చేయకండి. కొన్నిసార్లు ఒక చిన్న ఓదార్పు మాట, తీరికగా వినే కాస్త ఓపిక... ఒక ప్రాణాన్ని నిలబెట్టగలవు. అందరినీ ప్రేమించే మీరు, మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం మర్చిపోకండి. పరిపూర్ణత వెనుక పరిగెడుతూ మీ మనసును హింసించకండి. అలసిపోతే కాసేపు విశ్రాంతి తీసుకోండి, కానీ ఆశను మాత్రం వదులుకోవద్దు. మనసు గాయపడితే మూలన కూర్చోవాల్సిన అవసరం లేదు. వెలుగులు చిమ్మే సూర్యుడికి కూడా గ్రహణం పడుతుంది, అంతమాత్రాన సూర్యుడి కాంతి తగ్గిపోదు. మీ ఆలోచనల చిక్కుముడులను విప్పేందుకు చేయూత నందించడానికి నిపుణులు సిద్ధంగా ఉన్నారు. ఎవరైనా మానసిక సమస్యలు డిప్రెషన్ యాంగ్జైటీ ఒత్తిడి లాంటి సమస్యలతో బాధపడుతున్నట్లయితే వెంటనే తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఫోన్ నెంబర్లు 9391117100, 9440890073 లకు ఫోన్ చేసి తగు సూచనలు సలహాలు తీసుకోవచ్చు అని సైకాలజిస్ట్ పోగు అశోక్ సూచించారు. సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల ఉన్న అపోహలను, వివక్షను తుడిచిపెడదాం. “నేనున్నాను” అనే ఒక మాటతో పక్కవారి జీవితంలో ఆశల దీపాన్ని వెలిగిద్దాం. లక్ష్యం ఒక్కటే ఆరోగ్యకరమైన మనస్సు... ఆనందమయమైన సమాజం అని పేర్కొన్నారు.

# టపాసుల కొనుగోళ్లలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

### నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు

### త్వరలో అధికారులకు ఫిర్యాదు చేస్తాం

### సీసీసీ చైర్మన్ మొగిలిచర్ల సుదర్శన్




**వరంగల్ సిటీ, అక్టోబరు 09(ప్రజాజ్యోతి):** దసరా, దీపావళి పండుగల సందర్భంగా బాణసంచా కొనుగోళ్లలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సీసీసీ చైర్మన్ మొగిలిచర్ల సుదర్శన్ సూచించారు. నాణ్యత లేని, ప్రమాదకరమైన టపాసుల విక్రయాలతో వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. శుక్రవారం నగరంలోని శివనగర్‌లో గల సమాఖ్య కార్యాలయంలో మురారిశెట్టి యశ్వంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లా సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాణసంచా విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత ధ్రువపత్రాలు కలిగిన గ్రీన్ క్రాకర్స్‌నే విక్రయించాలని సూచించారు. టపాసుల ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్ ఉండాలని తెలిపారు. సమాఖ్య ఇటీవల నిర్వహించిన టెస్ట్ పర్చేజ్‌లో వరంగల్ చిన్న బ్రిడ్జి, హంటర్ రోడ్, పాత బీటుబజార్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని దుకాణాల్లో కొనుగోలు చేసినప్పుడు ఒరిజినల్ బిల్లులు ఇవ్వలేదని, ఒకే రకమైన వస్తువులకు దుకాణాల మధ్య ధరల్లో వ్యత్యాసాలు ఉన్నాయని సుదర్శన్ వెల్లడించారు. ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్లు లేకపోవడంతో పాటు గ్రీన్ క్రాకర్స్ అందుబాటులో కనిపించలేదని పేర్కొన్నారు. ఈ అంశాలపై ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బాణసంచాను కిలోల లెక్కన విక్రయించే విధానానికి దూరంగా ఉండాలని వినియోగదారులకు సూచించారు. ఈ విధానంలో ధర, నాణ్యత విషయంలో మోసపోయే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమాఖ్య ప్రతినిధులు వివిధ మాధ్యమాల ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సమాఖ్య జిల్లా ప్రతినిధులతో పాటు టెక్నికల్, లీగల్ అడ్వైజర్లు దిద్దీ లక్ష్మీనారాయణ, బండి అనిల్ కుమార్, రాయబారపు భిక్షపతి, శ్రీనివాస్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

### చందుపట్ల సాయి తిరుపతిరెడ్డి పిలుపు



**పరకాల, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి):** పట్టభద్రులంతా ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని 9, 10, 11వ వార్డుల ఇన్‌చార్జి చందుపట్ల సాయి తిరుపతిరెడ్డి కోరారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో శుక్రవారం పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ంఈ కార్యక్రమంలో 10వ వార్డు కాంటెస్టెడ్ అభ్యర్థి పిట్ట స్వప్న దేవేందర్, 9, 10, 11వ వార్డుల ఇన్‌చార్జి చందుపట్ల సాయి తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి బండి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. వార్డు ఇన్‌చార్జిలు రాసమళ్ల సతీష్, చెరుకు సుధాకర్, చెరుకు నాగరాజు, బుస్స భద్రయ్య, గూడెల్లి రజిత తదితరులు పాల్గొన్నారు. అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# 18వ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పరకాల, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 18వ డివిజన్‌లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ రేగూరి కరుణ విజయపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక రేషన్ డీలర్ ఏకు భవానీ, నాయకులు ఏకు రఘుపతి, శనిగరం శ్రీనివాస్‌లతో కలిసి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఎఫ్‌ఎంజిఈ వైద్యుల నిరసన - సమాన స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్




**నర్సంపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న ఎఫ్ ఏం జి ఈ వైద్యులు శుక్రవారం రోజున ఆసుపత్రి ఆవరణలో నిరసన చేపట్టారు.సమాన పనికి సమాన స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేతబట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఆంగ్లంలో,స్టైపెండ్ కోసం కాదు సమానత్వం కోసం పోరాటం, మా శ్రమకు స్టైపెండ్ మా హక్కుఅంటూ తెలుగులో నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసి,కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎఫ్ఏం జి ఈ పరీక్షలో ఉత్తీర్ణులై,తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ద్వారా మెరిట్ ప్రకారం నర్సంపేట మెడికల్ కాలేజీకి కేటాయించబడ్డామని తెలిపారు.ఇక్కడ భారతీయ వైద్య విద్యార్థులతో సమానంగా 12 గంటల డ్యూటీలు, ఎమర్జెన్సీ,రాత్రి డ్యూటీలు చేస్తున్నప్పటికీ తమకు స్టైఫండ్ విషయంలో వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం 2025 జూన్ 28న జారీ చేసిన జీవో ప్రకారం ఎంబీబీఎస్ ఇంటర్న్‌లకు రూ.29,792 స్టైఫండ్ ఇస్తుండగా,ఎఫ్ ఏం జి ఈ వైద్యులకు ఆ మొత్తం ఇవ్వడం లేదని,కొన్ని చోట్ల అసలు ఇవ్వట్లేదని వారు పేర్కొన్నారు.ఎన్ఎంసీ 2022 మార్గదర్శకాలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమకు కూడా సమాన స్టైఫండ్ ఇవ్వడం తమ హక్కు అని స్పష్టం చేశారు.వెంటనే తెలంగాణ ప్రభుత్వం,వైద్య విద్య శాఖ స్పందించి నర్సంపేట మెడికల్ కాలేజ్ లోని ఎఫ్ ఏం జి ఈ ఇంటర్న్‌లకు సమాన స్టైఫండ్ అమలు చేసి,పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కామారెడ్డిపల్లిలో భూముల రీ-సర్వే

### క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, ఆర్డీఓ



**పరకాల, అక్టోబరు 09, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న శుక్రవారం కామారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూములకు సంబంధించిన వివరాలు, ఇప్పటివరకు చేపట్టిన సర్వే పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రీ-సర్వే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. సర్వే ప్రక్రియపై రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ, పారదర్శకంగా, సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులందరూ అధికారులకు, సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల తహసీల్దార్ టి. విజయలక్ష్మి, మండల సర్వేయర్ విజయ్ కుమార్, అదనపు గిర్దావర్ ఖయ్యూం, గ్రామ పాలన అధికారి లావణ్య, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మహిళలు హక్కులపై అవగాహన పెంచుకోవాలి..**
**ధైర్యంగా ముందుకు సాగాలి**
**రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద**
**మహిళల హక్కులపై వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు విద్యార్థి దశ నుంచే తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళల హక్కులపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్ట్స్ కళాశాల నుంచే ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

**మహిళల భద్రత అందరి బాధ్యత**

సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని నేరెళ్ల శారద అన్నారు. మహిళలకు కుటుంబంలోనూ, సమాజంలోనూ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను గౌరవించేలా పురుషుల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే సమానత్వంతో కూడిన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మహిళలకు విద్య, స్వేచ్ఛ, ఆత్మగౌరవం ఎంతో అవసరమన్నారు. బాలికలకు స్వీయరక్షణ శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని, ప్రతి శుక్ర, శనివారాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తమ హక్కులను తెలుసుకోవడంతోపాటు వాటిని సాధించుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక**

కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని అన్నారు. మహిళలంతా ఒకచోట చేరి పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. కూడా చైర్మన్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల ఉత్తర తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిందన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు వంటి ప్రముఖులు ఈ కళాశాలలో విద్యనభ్యసించడం గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతోపాటు భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలకమండలి సభ్యురాలు ఆచార్య బి. రమాదేవి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమై, పూలతో బతుకమ్మలను అలంకరించి సామూహికంగా జరుపుకునే విశిష్టమైన వేడుక అని అన్నారు. ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ కళాశాల శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేలా కృషి చేయాలని కోరారు. నాయిని నీలిమ, మహిళా కమిషన్ సభ్యులు రాధాబాయి, రమాదేవి బతుకమ్మ పండుగ ప్రాధాన్యాన్ని వివరించారు.

**ఆకట్టుకున్న ఆటపాటలు**

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ బతుకమ్మ వేడుకల ద్వారా విద్యార్థులకు తెలంగాణ వారసత్వ సంపదపై అవగాహన కలుగుతుందన్నారు. విద్యతోపాటు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. డీజే సంగీతం మధ్య కళాశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ ఎస్.ఎన్. రెహమాన్, అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ ఆదిరెడ్డి, సహాయ రిజిస్ట్రార్ సునీల్, పలువురు అధ్యాపకులు, మహిళా కమిషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలి



**పరకాల, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. పరకాల పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడంతోపాటు, ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో 6, 7, 8వ వార్డుల ఎమ్మెల్సీ ఇన్‌ఛార్జి, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు, 6వ వార్డు అధ్యక్షుడు తుమ్మల రాణి-రవి, అల్లె చిరంజీవి, వార్డు ఎమ్మెల్సీ ఇన్‌ఛార్జి శివ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజినీ కాంత్ డిమాండ్**



**ఆత్మకూరు, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో వైద్య, సామాజిక రంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు, విద్యావేత్త, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్పీ)మండల అధ్యక్షుడు బాగాజీ రజినీ కాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గత రెండు దశాబ్దాలుగా పేద, బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందిస్తూ, విద్యా రంగంలో వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు సాహిత్యం, విద్య, వైద్యం, సామాజిక సేవలో ప్రతిభ కనబరిచిన వారికి ఇవ్వాలని, ఈ అర్హతలన్నీ డాక్టర్ రామకృష్ణకు ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ వెంటనే స్పందించి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్**



**నర్సంపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నాడు నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ ముఖ్య అతిథిగాహాజరయ్యారు.. మండలంలోని గురిజాల, లక్నేపల్లి,రామావరం,చిన్న గురిజాల,జీజీఆర్ పల్లి,గ్రామాలకు చెందిన నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ బాధ్యులకు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపెల్లి సందీప్ బొంత రంజిత్ కలిసి మాట్లాడుతూ,రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ ను గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి,త్వరలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దివంగత మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డితనయుడు కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కొరకు కలిసికట్టుగా పని చేయాలి, అలాగే కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు,రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో అమలవుతున్న కాంగ్రెస్ ప్రజా పాలన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గురిజాల గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మంచిగా శ్రావణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా హరీష్ ఉపాధ్యక్షుడు ఎడ్ల కిషోర్ ప్రధాన కార్యదర్శి అల్లి హేమంత్ మీడియా కోఆర్డినేటర్ సమ్మెట మోహన్ లక్నపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గొట్టపర్తి శ్రవణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల వీరన్న ఉపాధ్యక్షుడు ఎండి ఫిరోజ్ ప్రధాన కార్యదర్శి లక్కాకుల సాయి మీడియా కోఆర్డినేటర్ తూర్పాటి మునేందర్ రామావరం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నకిరబోయిన ఉదయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్: నాస్ విజయ్ ఉపాధ్యక్షుడు ఆరెపల్లి సాగర్ ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రఘు మీడియా కోఆర్డినేటర్ జినుకల పవన్ కుమార్ చిన్న గురిజాల గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడు మిట్టపల్లి అనిల్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సొల్లంకి వినయ్ ఉపాధ్యక్షుడు పుట్ట సతీష్ ప్రధాన కార్యదర్శి ధారబోయిన ప్రశాంత్ మీడియా కోఆర్డినేటర్ అమ్మిరెడ్డి రాజు జీజీఆర్ పల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కత్తుల రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ దగ్గుల శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు'ఇంజ పెల్లి నాగరాజ్ ప్రధాన కార్యదర్శి: మంద వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, గురజాల గ్రామ పార్టీ అధ్యక్షులు సిరపురపు నరసయ్య,మండల ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, దౌడు భాస్కర్, సొసైటీ చైర్మన్ ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు సాంబలక్ష్మి, లక్నపెల్లి పార్టీ అధ్యక్షులు ఓరంకి వెంకన్న,సర్పంచ్ ఐలోని అశోక్, సీనియర్ నాయకులు,రామవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి,సర్పంచ్ ఎర్నం అనిత మోహన్,సీనియర్ నాయకులు,చిన్న గురజాల గ్రామ సర్పంచ్ రాగిరి కమలాకర్, మాజీ సర్పంచ్ అమ్మిరెడ్డి శంకరయ్య, పిండి కుమారస్వామి,కందుల రవి,పోశాల ఐలయ్య,రాగిరి కమలాకర్,జి జి ఆర్ పల్లె గ్రామ సర్పంచ్ బూస నరసయ్య,గ్రామ అధ్యక్షులు మిట్టపల్లి సురేందర్, ఉప సర్పంచ్ బుచ్చయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు




**నర్సంపేట అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)** నర్సంపేట అమావాస్యకు ఒకరోజు ముందుగానే బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి. కళాశాల విద్యార్థినిలు అందరూ రకరకాల పూలతో బతుకమ్మ పేర్చుకొని సాంప్రదాయ దుస్తులు ధరించి కళాశాలకు వచ్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. కోలాటం పాటలతో కళాశాల ప్రాంగణం అంతా మారి మోగిపోయాయి. తెలంగాణ సాంస్కృతి ఈ ఉట్టి పడేటట్లు విద్యార్థులు వివిధ రకాల పాటలకు డ్యాన్సులు వేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి డాక్టర్ వనజ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణలో అతి ముఖ్యమైన పండుగ అన్నారు ముఖ్యంగా తొమ్మిది రోజులు మహిళా లోకం వివిధ పూల తో బతుకమ్మలను పేర్చి ఆడి పాడే పండుగ ప్రపంచంలో నే ఎక్కడ లేని విధంగా తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆడుతూ పాడుతూ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలను సాంస్కృతి సంప్రదాయాలను కాపాడడానికి విద్యార్థునిలు ముందు వరుసలో ఉండాలన్నారు. కళాశాలలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించడానికి కాపాడడానికి కళాశాల ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు సుమారు 300 మంది విద్యార్థునిలు పాల్గొన్నారు.

# ఆనంద రామాలయంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మండల బీజేపీ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక మైన ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన పోరెడ్డి ప్రదీప్ రెడ్డి శ్రీ ఆనంద రామాలయంలో హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆరుట్ల కేశవమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రదీప్ రెడ్డికి యువకులు పెద్దలు సన్మానం చేశారు. అనంతరం బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రదీప్ రెడ్డి నాయకత్వంలో యువకులను బిజెపిలోకి ఎక్కువ సంఖ్యలో చేరుతారని ఆశిస్తున్నామన్నారు. ప్రదీప్ రెడ్డి చురుకైన కార్యకర్త జిల్లా నాయకత్వం ఆలోచించి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముందు ముందు ఇంకా మరెన్నో పదవులు పొందాలని ఆత్మకూరు మండలానికి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల నరేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దినేష్, బిజెపి దామెర మండలం ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, బూత్ అధ్యక్షులు పెండ్యాల సునీల్ రెడ్డి, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, పరికి రాజు, పరశురాం, ప్రశాంత్, బీజేవైఎం నాయకులు బండి రాజశేఖర్, బండి శ్రవన్ కుమార్, పోరెడ్డి సమ్మిరెడ్డి, పరికి దేవేందర్, శివ, బలభద్ర సాయిరామ్, గ్రామ పెద్దలు, యువకులు రితిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు ప్రశాంతం



**నర్సంపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట డిపో ఎన్ ఏం యు గౌరవ అధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్ ఎన్ ఏం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ మౌలాన ఎన్నికలవేళ వరంగల్ రీజియన్ నర్సంపేట డిపోను సందర్శించినారు ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో ఎన్ ఏం యు, ఈ యు,టీ ఏం యు, టీ జె ఏం యు కార్మికులు ఓటు హక్కు ను వినియోగించుకొని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.ఎన్.రావు బండి బాబు గోలకొండ వేణు రాంబాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్,ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తమ్ కుమార్, 29వ డివిజన్ కార్యదర్శి దొమ్మటి కుమారస్వామి ఉమ్మడి జేఏసీ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**టీఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ డిమాండ్**



**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9** చిన్నగూడూరు: ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీఎస్‌యూటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని చిన్నగూడూరు ఉన్నత పాఠశాల, జయ్యారం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీ.ఏ లను ప్రకటించి వెంటనే చెల్లించాలని, పీఆర్సీని ప్రకటించాలని, ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మరో దశ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని మురళీకృష్ణ హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను చెల్లించడంతో పాటు పీఆర్సీ ప్రక్రియను ప్రారంభించి, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనాచారి, చిన్నగూడూరు మండల అధ్యక్షులు రహ్మాన్, భాద్యులు రామకృష్ణ, ప్రసాద్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ ఆందోళనకు మాస్ లైన్ మద్దతు




**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9..**
.సీఇసీ జ్ఞానేశ్ కుమార్ ను భర్తరఫ్ చేసి, తొలగించిన 13 కోట్ల ఓట్లను పునరుద్ధరించాలని దేశ రాజధాని ఢిల్లీ నగరంలో రేపు జరుప తలపెట్టిన జంతర్ మంతర్ నిరసనకు సిపిఐ టఎంఎల్ఈ మాస్ లైన్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు మహబూబాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఓటు హాక్కు ప్రధానమని దానిని రాజకీయ దురుద్దేశంతో తొలగించటం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో పరిపాలన కోసం ఎన్నిక కాబడే ప్రజాప్రతినిధులు వయోజన ఓటు హక్కు ద్వారానే అధికారంలోకి వస్తారన్న కనీస జ్ఞానం ఈ మోడీ ప్రభుత్వానికి లేదా అని అన్నారు. రోహింగాల ఓట్లను తొలగిస్తున్నామని చెబుతూ  పామ్ నెంబర్ 7 పేరుతో తమకు ఇష్టం లేని వ్యక్తుల కుటుంబాల ఓట్లను తొలగించే కుట్ర జ్ఞానేష్ కుమార్ ద్వారా మోడీ - అమిత్ షాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇష్టమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటానికి ఓటు వేసే ప్రజలు ఇకపై ప్రజాప్రతినిధులకు ఇష్టమైన వారికి మాత్రమే ఓటు ఉండే విధంగా చేస్తున్న ఈ చర్య భారత ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. గత 12 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి బయటిదేశాలని వస్తున్న వారినీ గుర్తించటంలో ఏమి అడ్డంకులు ఏర్పడ్డాయని అన్నారు. వలస కార్మికులకు,సంచార జాతుల ప్రజలకు స్టిరమైన చిరునామా లేకపోతే వారు భారతీయులు కారా అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో 2023లో ఎన్నికల సంఘం కోసం చేసిన చట్ట సవరణ అత్యంత దుర్మార్గమైనదని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే నిరసన కార్యక్రమం లేవనెత్తిన డిమాండ్స్ సరైనవని వాటికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సంఘీభావ ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు. సిపిఐ (ఎంల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు  ముంజంపల్లి వీరన్న, చిర్ర సూరి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, జిల్లా అధ్యక్షులు బానోతు నశీదీశ్వర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు....ం

## మహాలయ అమావాస్య సందర్భంగా మహా అన్నదానం



**మరిపెడ,అక్టోబర్9(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో మహాలయ పిత్రుపక్ష అమావాస్యను పురస్కరించుకుని శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని రామాలయ కమిటీ సభ్యులు చేపట్టారు.ఈ సందర్భంగా అర్చకులు సుదర్శన్ బట్టర్ భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాలయ అమావాస్య సందర్భంగా తమ కుటుంబాల్లో మరణించిన పెద్దలను స్మరించుకుంటూ,వారి ఆత్మశాంతి కోసం భక్తులు ప్రార్థనలు చేశారు.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.పితృదేవతలను స్మరించుకుంటూ మరణించిన వారందరికీ ఆత్మశాంతి కలగాలని,వారి ఆశీస్సులు కుటుంబ సభ్యులపై ఉండాలని భక్తులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటిచెప్పేలా ఈ కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంట్ల రంగారెడ్డి,ఉల్లి శ్రీనివాసరావు,బోనగిరిసత్యనారాయణ,బూరుగు దిలీప్ కుమార్,పువ్వాడ నర్సయ్య,గర్రెపల్లి నర్సయ్య,బోడ రూప్లా,కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి,ఉప్పల రాంబాబు,వెంపటి కృష్ణమూర్తి,గర్రెపల్లి జానకిరామయ్య,యరమళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణే ధ్యేయం.

సర్పంచ్ ధరావత్  యమున సుమన్ నాయక్...

నారాయణపురంలో బోర్వెల్ రీఛార్జ్ పనుల ప్రారంభం...





**కేసముద్రం, అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):**గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెంపొందించేందుకు మరియు భవిష్యత్తులో తాగు, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా, నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువుకొమ్ము తండాలో బోర్వెల్ రీఛార్జ్ పనులను స్థానిక సర్పంచ్ ధరావత్ యమున సుమన్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలువురు ప్రముఖ అధికారులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వర్షపు ప్రతి చుక్కను భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా భూగర్భ జల మట్టం గణనీయంగా పెరుగుతుందని, దీనివల్ల బోర్లు ఎండిపోయే సమస్య నుంచి రైతులు, గ్రామీణ ప్రజలు ఉపశమనం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాటోత్ వీరన్న, పంచాయతీ సెక్రెటరీ మంద చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుకొనుటకు స్థలం సిద్ధం,



**శాయంపేట, అక్టోబరు 9 ప్రజా జ్యోతి :** శాయంపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలను జరుపుకొనుటకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ చింతల ఉమా-రవిపాల్ , ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ ప్రత్యేక చొరవ తీసుకొని మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాళ్లకుంట సమీపంలో  ట్రాక్టర్ సాయంతో గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించి స్థలాన్ని శుభ్రం చేయించారు.బతుకమ్మలు పేర్చేందుకు, మహిళలు సంప్రదాయ ఆటపాటలతో పండుగను ఆనందంగా జరుపుకునేందుకు వీలుగా పరిసరాలను సిద్ధం చేయించారు. పండుగకు వచ్చే మహిళలకు ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాళ్ల పెల్లి  రవీందర్, తట్ల ప్రవళిక-సాయి ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా ఇన్‌చార్జిగా నీలం భాస్కర్ నియామకం



**రఘునాథపల్లి, అక్టోబర్ 9 ( ప్రజాజ్యోతి)** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా ఇన్‌చార్జిగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన నీలం భాస్కర్ నియమితులయ్యారు. కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు సూచనలతో, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మరియు రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం ఈ నియామకం చేపట్టారు.ఈ నియామకానికి జనగామ జిల్లా అధ్యక్షులు జావీద్ పాషా సహకారం అందించగా, రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ నీలం భాస్కర్ నియామకాన్ని ప్రకటించారు.

## రాజ్యాధికార సాధనే కాన్షీరామ్ కు ఘననివాళి



**వెంకటాపురం,అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** :అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో బహుజనులు బానిసలుగా ఉంటూ ఓట్లు వేసే యంత్రాలుగా మారకూడదని,దేశంలో నూటికి 80% ఉన్న బహుజనలు మన ఓట్లు మనమే వేసుకొని రాజ్యాధికార పీఠాన్ని చేపట్టాలనే నినాదాన్ని అందించిన మహానుభావుడు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పి)వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షీరామ్ అని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.శుక్రవారం కాన్షిరామ్ వర్ధంతి సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ అధ్యక్షతన సంఘ నాయకులు,కార్యకర్తలు కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలకు రాజకీయ వేదిక అవసరమని 1983లో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వందల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేస్తూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలైన బహుజనులను రాజకీయ చైతన్యవంతులను చేసి దళిత మహిళను ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామ్ కే దక్కిందని కొని ఆడారు.బహుజన సమాజం కోసం తన జీవితాన్నే పణంగా పెట్టి రాజ్యాధికార సాధన కోసం విప్లవాత్మక పోరాటాలు కొనసాగించిన మహోన్నత ఉద్యమ సూర్యుడు కాన్షీరామ్ అని అన్నారు.బహుజన రాజ్యం కోసం ఆయన ఆలోచనలను,ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం దిశగా ఆలోచనలు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,యాసం మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ బోడ ధర్మ నాయక్ మృతి పట్ల శ్రీపాల్ రెడ్డి సంతాపం



**మరిపెడ,అక్టోబర్9(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోడ తండాకు చెందిన వార్డు మెంబర్ బోడ ధర్మ నాయక్ గురువారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి శుక్రవారం బోడ తండాకు చేరుకుని ధర్మ నాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బోడ ధర్మ నాయక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, గంధసిరి బిక్షపతి,బంక ప్రమోద్, చెన్నూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెగువేరా స్ఫూర్తితో యువత పోరాటాల్లో ముందుండాలి

పివైఎల్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



**కొత్తగూడ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** క్యూబా విప్లవకారుడు కామ్రేడ్ చెగువేరా స్ఫూర్తితో యువత సామాజిక మార్పు కోసం జరిగే పోరాటాల్లో ముందుండాలని పివైఎల్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాలడుగుల కృష్ణ స్మారక భవనంలో చెగువేరా వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్యాయం, అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా చెగువేరా సాగించిన పోరాటం ప్రపంచవ్యాప్తంగా యువతకు ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజా హక్కుల సాధన కోసం యువత చైతన్యవంతమై, సమాజంలో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిరుద్యోగం, పేదరికం, సామాజిక అసమానతలు యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, వీటి పరిష్కారం కోసం యువత సంఘటితమై ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. చెగువేరా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు పుల్లన్న, రాజమల్లు, నిర్మల, వెంకటేష్, సారయ్య, అర్జున్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్ద వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను పాఠశాలకు తీసుకువచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించి, చివరి రోజున సద్దుల బతుకమ్మను జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ఐదో తరగతి విద్యార్థిని చింతకింది శ్రీకృతి ప్రథమ బహుమతి, యూకేజీ విద్యార్థిని ఈ. రియా ద్వితీయ బహుమతి, ఒకటో తరగతి విద్యార్థిని మహి తృతీయ బహుమతి సాధించారు. అదే తరగతికి చెందిన సాన్వి కన్సొలేషన్ బహుమతి అందుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు తులసి, సాలెహా, బజ్జూరి రజిత, నుస్రత్, లూథియా, తస్లీమా, సుమలత, సాయికృష్ణ, ప్రవీణ్‌తో పాటు బీజేపీ కరీమాబాద్ మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు, బీజేపీ ఓబీసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

గ్రామంలో షూరువైన పూల జాతర



**రాయపర్తి అక్టోబర్ 9 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి అంగన్వాడి 2 కేంద్రంలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకు నిచ్చే తల్లి బతుకమ్మ అని అన్నారు తొమ్మిది రోజులు బొడ్డేమ్మను నిలిపి ఆ తర్వాత తొమ్మిది రోజులు బతకమ్మను పేర్చి మహిళలంతా పువ్వుల సంబరాలతో బతుకమ్మలను పేర్చి ఆడుకుంటారని తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. సందర్భంగా మహిళలు గోరింటాకు గాజులు వేసుకుంటారని తొమ్మిది రోజులు ఆటపాటలతో గ్రామాలన్నీ సంబరాలతో నిండిపోతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి, సూపర్వైజర్ మాధవి లత అంగన్వాడీ టీచర్ యాకుబీ, తల్లులు భవాని, మనీషా, కళ్యాణి ,రవళి , స్రవంతి, నికిత తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డెమ్మ ఆడే మహిళలకు డీజే

సౌండ్ బాక్స్ సెట్ అందించిన

ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 9 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో ఎస్ సి కాలనీలో బొడ్డెమ్మ ఆడే స్థానిక మహిళల విన్నపం మేరకు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున డి జె బాక్స్ సెట్ ను అందించిన.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ డీజే బాక్స్ సెట్ ను మహిళలకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,స్థానిక నాయకులు చిన్నల రాజబాబు, బండి రాజబాబు, బొమ్మెర విరస్వామి, భాషబోయిన సుధాకర్, ఎండీ అంజద్ పాషా, ఆకారపు దేవేందర్, నిమ్మల మల్లయ్య, రఫి, పుట్ట అశోక్, తాటికల మహేందర్, వెలుపుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లహరి పబ్లిక్ పాఠశాలలో విద్యార్థిల ముందస్తు బతుకమ్మ వేడుకలు

కరెస్పాండెంట్ రవిచంద్ర





**రాయపర్తి అక్టోబర్ 9 ప్రజా జ్యోతి** రాయపర్తి మండల కేంద్రంలోని లహరి స్కూల్లో శుక్రవారం  ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.రవిచందర్  మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అతి పెద్ద ప్రతీకలు అయిన బతుకమ్మ, దసరా పండుగలు తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలోని పలు రకాల పూలతో బతుకమ్మను అమర్చి పూజించే సంప్రదాయంగా మరియు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకుంటామని వివరించారు .ఈ వేడుకలలో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తేజశ్రీ, నిత్యశ్రీ, వర్షిత,  నీష్మ, ఎన్.రాజేశ్వరి, రిషిక ,జయ ,రాజేశ్వరి, తేజశ్రీ, రింషా, శరణ్య ,రశ్మిత, సరస్వతి, బి .నిత్యశ్రీ ,నివేదిక, యష్ణ వర్ధన, రియాన్సిక, శ్రణవి, ఎం.మను  మేఘన, హదియా, శ్రీవిద్య, డి.ఆద్యశ్రీ ,యు.మను యస్ .ఆద్య, రితిక శ్రీహర్షిని, నిహాన్సిక ,హిమవేదాన్షి, చరిత, హర్షిత ,నైనిక, సహన్య, నిక్షిత, కే.రిషిక తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.ఉమారాణి గారు ఉపాధ్యాయులు జ్యోతి, స్వర్ణలత ,స్రవంతి ,శ్వేత ,రవళి పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మా..ఆడపిల్ల బతుకు పూలవనమవ్వాలి!

## పూల పండుగలో ప్రకృతి సందేశం..
## మహిళా సాధికారతలో సామాజిక చైతన్యం

**మరిపెడ,అక్టోబర్9(ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ.ప్రకృతితో మానవ సంబంధానికి, మహిళల ఐక్యతకు, గ్రామీణ జీవన సంస్కృతికి,తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిబింబంగా నిలిచే ఈ పూల పండుగ మహిళా సాధికారతకు, ఆడపిల్లల హక్కులకు,సామాజిక చైతన్యానికి స్ఫూర్తిగా నిలవాలి.ఆడపిల్ల పుట్టుకను ఆహ్వానించి, ఆమెకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే బతుకమ్మ పండుగకు నిజమైన అర్థం చేకూరుతుంది.

**ప్రజల జీవన చరిత్రగా బతుకమ్మ పాటలు**

బతుకమ్మ కేవలం పూల పండుగ కాదు. తరతరాలుగా ప్రజల నోటిమాటగా,పాటగా ప్రయాణించిన తెలంగాణ జీవన చరిత్ర.బతుకమ్మ చుట్టూ మహిళలు వలయంగా చేరి పాడే జానపద గీతాల్లో పురాణ కథలతో పాటు కుటుంబ బంధాలు,పుట్టింటి అనురాగం,అత్తింటి అనుభవాలు,వ్యవసాయ జీవితం, ప్రకృతి, కష్టసుఖాలు,సామాజిక సంబంధాలు ప్రతిబింబిస్తాయి."ఇద్దరక్క చెల్లెల్లు ఉయ్యాలో.. ఒక్కూరికి ఇస్తిరి ఉయ్యాలో.." వంటి జానపద గీతాలు అక్కాచెల్లెళ్ల అనుబంధాన్ని,కుటుంబ బంధాలను,ఆత్మీయతను ఆవిష్కరిస్తాయి. పుస్తకాలలో నమోదైన చరిత్రకు భిన్నంగా ప్రజల అనుభవాలను, భావోద్వేగాలను, జీవన విధానాలను మౌఖిక సంప్రదాయం ద్వారా తరతరాలకు అందించే విశిష్టత బతుకమ్మ పాటలకు ఉంది.బతుకమ్మ సందర్భంగా మహిళలు, సోదరీమణులు, బంధువులు,పొరుగింటి వారు ఒకచోట చేరి పాటలు పాడటం, సంబరాల్లో పాలుపంచుకోవడం సామూహిక జీవనానికి ప్రతీక. చివరగా చెరువుల వద్దకు చేరి బతుకమ్మను నిమజ్జనం చేయడం ఈ పండుగలోని సంప్రదాయానికి మరో ముఖ్యమైన అంశం.

**ఆడపిల్ల పుడితేనే బతుకమ్మకు నిజమైన అర్థం**

బతుకమ్మను రంగురంగుల పూలతో అందంగా పేర్చినట్లే, సమాజాన్ని కూడా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పిస్తూ నిర్మించాలి.అయితే ఆడపిల్ల పుట్టుకను భారంగా భావించే ఆలోచనా ధోరణి ఇంకా సమాజానికి సవాలుగానే ఉంది.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5, 2019-21)ప్రకారం, తెలంగాణలో 0-6సంవత్సరాల వయస్సు గల పిల్లల లింగ నిష్పత్తి ప్రతి 1,000 మంది అబ్బాయిలకు 917 మంది అమ్మాయిలుగా నమోదైంది. దేశవ్యాప్తంగా ఈ నిష్పత్తి 929గా ఉంది. ఈ గణాంకాలు ఆడపిల్లల పట్ల సమానత్వ దృక్పథాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి.లింగ నిర్ధారణ ఆధారంగా గర్భస్థ శిశువును ఎంపిక చేయడం చట్టవిరుద్ధం.అయితే చట్టాలు అమలుకావడంతోపాటు సమాజంలో ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలి. ఆడపిల్ల భారమేమీ కాదు. ఆమె కుటుంబానికి, సమాజానికి,దేశానికి భవిష్యత్తు.ఆడపిల్ల పుట్టిన రోజును భారంగా కాకుండా పండుగగా జరుపుకోవాలి.అబ్బాయితో సమానంగా ఆహారం,ఆరోగ్యం,విద్య,అవకాశాలు కల్పించాలి. ఆమె కలలకు కుటుంబం అండగా నిలవాలి.ఆమె స్వతంత్రంగా ఆలోచించేలా,నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలి. "ఆడపిల్లను పుట్టనిద్దాం.. బ్రతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. విజయ పతాకలై విహరింపజేద్దాం!" అనే నినాదం ప్రతి ఇంటి ఆలోచనగా మారాలి.

**ప్రకృతితో మమేకమైన పూల పండుగ**

వర్షాకాలం చివర్లో తెలంగాణ పల్లెల్లో విరబూసే తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి స్థానిక పుష్పాలతో బతుకమ్మను పేర్చడం ప్రకృతితో ప్రజలకున్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. స్థానిక పూలను సేకరించడం, వాటితో బతుకమ్మను అలంకరించడం ద్వారా ప్రాంతీయ పుష్ప వైవిధ్యంపై అవగాహన పెంపొందుతుంది.తంగేడు పువ్వు తెలంగాణ ప్రకృతి, సంస్కృతితో విడదీయలేని సంబంధాన్ని కలిగి ఉంది. బతుకమ్మ పండుగ ప్రకృతి అందాలను ఆస్వాదించడంతోపాటు స్థానిక జీవవైవిధ్యాన్ని గుర్తించే అవకాశాన్ని కల్పిస్తుంది.అయితే సంప్రదాయ విశిష్టతను శాస్త్రీయ ఆధారాలతో అర్థం చేసుకోవడం అవసరం. బతుకమ్మలోని ప్రకృతి సందేశాన్ని మూఢనమ్మకాలతో ముడిపెట్టకుండా,స్థానిక పుష్ప వైవిధ్యం, ఋతుచక్రం,చెరువుల పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి.పండుగ నిర్వహణలో పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**మహిళా సాధికారతకు బతుకమ్మ స్ఫూర్తి**

బతుకమ్మ చుట్టూ మహిళలు వలయంగా నిలబడి పాటలు పాడే దృశ్యం సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.ఆ వలయంలో ప్రతి ఒక్కరికీ స్థానం ఉంటుంది. సామూహికంగా పండుగను నిర్వహించడం ద్వారా మహిళల మధ్య ఐక్యత,పరస్పర సహకారం,ఆత్మీయత బలపడతాయి.ఈ సంప్రదాయాన్ని ఆధునిక మహిళా సాధికారతతో అనుసంధానించాల్సిన అవసరం ఉంది.బతుకమ్మ మహిళలను ఇంటికే పరిమితం చేసే పండుగగా కాకుండా,విద్య, విజ్ఞానం,ఉపాధి,ఆర్థిక స్వావలంబన, నాయకత్వం వైపు నడిపించే స్ఫూర్తిగా మారాలి. మహిళ విద్యావంతురాలైతే కుటుంబానికే కాకుండా సమాజానికి జ్ఞానాన్ని అందిస్తుంది. ఆర్థికంగా స్వావలంబురాలైతే కుటుంబ బలం పెరుగుతుంది. నిర్ణయాధికారం పొందితే సమాజంలో సమానత్వం మరింత బలపడుతుంది.మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం కుటుంబ అభివృద్ధికే కాకుండా సమాజ ప్రగతికి కూడా కీలకం.అందువల్ల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఆడపిల్లల విద్య, బాల్య వివాహాల నివారణ, మహిళల ఆరోగ్యం,ఉపాధి అవకాశాలు, హక్కులు, భద్రత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పండుగ ఆనందం సామాజిక మార్పునకు దోహదపడాలి.



**తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక**

తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపులో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉంది. తెలంగాణ ఉద్యమ కాలంలోనూ ఈ పండుగ ప్రజల సాంస్కృతిక స్వరాన్ని ప్రతిధ్వనింపజేసింది. నేడు తెలంగాణ ప్రజల జీవన విధానంలో విడదీయరాని భాగంగా కొనసాగుతోంది.బతుకమ్మ అంటే పూల సమ్మేళనం మాత్రమే కాదు..ప్రజల జీవితాల సమ్మేళనం. పాటల సమాహారం మాత్రమే కాదు..తరతరాల జ్ఞాపకం. పండుగ మాత్రమే కాదు.. తెలంగాణ ఆత్మగౌరవం.పూలు వాడిపోతాయి. బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేస్తాం. కానీ ఈ పండుగ అందించే ప్రకృతి ప్రేమ, సోదరీభావం,సమానత్వం,మహిళా గౌరవం,సామాజిక చైతన్యం మన జీవితాల్లో శాశ్వతంగా నిలవాలి.

**ఆడపిల్ల ఎదుగుదలే సమాజ ప్రగతి**

బతుకమ్మ పండుగను కేవలం సంప్రదాయ వేడుకగా కాకుండా సమాజంలోని అసమానతలను తొలగించే వేదికగా మలచుకోవాలి.ఆడపిల్ల పుట్టుక నుంచి విద్య, ఉపాధి,నాయకత్వం వరకు ప్రతి దశలోనూ సమాన అవకాశాలు కల్పించాలి. మహిళల ప్రతిభకు గుర్తింపు,వారి నిర్ణయాలకు గౌరవం, వారి హక్కులకు రక్షణ కల్పించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధిని సాధిస్తుంది.

ఆడపిల్ల బతికితేనే బతుకమ్మకు అర్థం.ఆమె చదివితేనే సమాజానికి వెలుగు.ఆమె ఎదిగితేనే కుటుంబానికి బలం.ఆమె విజయం సాధిస్తేనే సమాజ విజయానికి పూలబాట.

బతుకమ్మ బతుకమ్మా..తెలంగాణ ఆడబిడ్డల బతుకుల్లో విద్యా వెలుగులు నింపాలి. వారి కలలకు రెక్కలు తొడగాలి.వారి ప్రతిభకు అవకాశాలు కల్పించాలి.వారి విజయాలతో తెలంగాణ నేలపై సమానత్వం, అభ్యుదయం,సామాజిక న్యాయం వెల్లివిరియాలి.

**లింగంపల్లి దయానంద్**
సాంస్కృతిక విభాగ కన్వీనర్,జన విజ్ఞాన వేదిక తెలంగాణ

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ..

**కేసముద్రం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు**

**విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడిన**

**మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న,**

**వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమానాగేశ్వర్ రావు..**





**కేసముద్రం, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కేసముద్రం మున్సిపాలిటీ చైర్పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమా నాగేశ్వర్ రావు అన్నారు.ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ముందస్తుగా కేసముద్రం స్టేషన్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిగా ఈ వేడుకలకు కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అల్లం రమా నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన పండుగల విశిష్టతను తెలుసుకొని, తెలంగాణ సంస్కృతి వారసత్వాన్ని భావితరాలకు అందించేలా కృషి చేయాలని సూచించారు.విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ బానోత్ అరుణ కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి, లక్ష్మి కుమారి, శ్రీ విద్యా, జ్యోతి సోని, నీలిమ, సమీనా,నర్సింహ రెడ్డి, విజయ్ చందర్, సదయ్య, సత్యనారాయణ, మధు, మదన్ మోహన్, సురేష్, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాల సోయగం.. సంబరాల బతుకమ్మ!

## శ్రీ వివేకవర్ధిని పాఠశాలల్లో అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





**కేసముద్రం, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌తో పాటు మహమ్మూద్‌పట్నం శివారులోని శ్రీ వివేకవర్ధిని రెసిడెన్షియల్ క్యాంపస్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకొచ్చారు. ఆటపాటలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో పాఠశాల ప్రాంగణాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహం, పూల బతుకమ్మల అందాలతో వేడుకలు కన్నులపండువగా సాగాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధించడం, పూలను పూజించడం, చెరువులు, నీటి వనరుల ప్రాధాన్యాన్ని గుర్తించడం ఈ పండుగలోని అంతరార్థమని వివరించారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజూ ప్రత్యేకమైన నైవేద్యాలు, ఆచారాలు ఉంటాయని, ప్రతి ఆచారం వెనుక ఆరోగ్యం, ప్రకృతి పరిరక్షణ, సామాజిక ఐక్యతకు సంబంధించిన విశిష్టత ఉందని తెలిపారు. మహిళలు, యువతులు, చిన్నారులు కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడటం మన సంస్కృతిలోని ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు వాటిని భావితరాలకు అందించవచ్చని అన్నారు.అనంతరం రెండు క్యాంపస్‌లలో ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు, రావణ దహన కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో



వేడుకలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..



**కేసముద్రం, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**విద్యుత్ సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నారాయణపురం గ్రామ సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు పీఎం జీవై పథకంలో భాగంగా నారాయణపురం గ్రామానికి మంజూరు అయిన విద్యుత్ నూతన కలెక్షన్ పనులను టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్సీ దర్శన్ కుమార్ ,కన్స్ట్రక్షన్ డిఇ సునీత, ఆపరేషన్ ఏడి మాలోత్ రాములు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యుత్ కలెక్షన్ పనులను వేగవంతంగాపూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాటోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కృషి గాయత్రి విద్యాలయంలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు



**కేసముద్రం,అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):** కేసముద్రం మున్సిపాలిటీ కృషి గాయత్రి విద్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాల ఆవరణలో విద్యార్థులతో బతుకమ్మ వేడుకలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు రంగురంగుల పూలతో చిన్న చిన్న బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఎంతో అందంగా ముస్తాబయ్యారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పాఠశాల ఆవరణమంతా సందడిగా మార్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మోడెం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ గౌరవించాలని,పూలను పూజించే గొప్ప సంప్రదాయం మన తెలంగాణకే సొంతమని తెలిపారు.ఇప్పటి నుండే విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలు నిర్వహించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోడెం శోభారాణి, పాఠశాల ఇంచార్జ్ జున్ను రాకేష్, ఉపాధ్యాయులు స్రవంతి,స్పందన,కవిత సుమతి విద్యార్థులు, పాల్గొన్నారు.

# అర్వణపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కేసముద్రం, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్వణపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దసరా సెలవుల నేపథ్యంలో చిన్నారులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు సూపర్ వైజర్ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె ఆధ్వర్యంలో అంగన్వాడీ ఆవరణలో చిన్నారులు, మహిళలు కలిసి తంగేడు, గునుగు, బంతి, చేమంతి వంటి రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా నిలబడి కోలాటం ఆడుతూ, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో అంగన్వాడీ కేంద్రాన్ని సందడిగా మార్చారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని, చిన్న వయస్సు నుండే పిల్లల్లో మన సంస్కృతి పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అంగన్వాడీ టీచర్లు రేణుక, సౌందర్య ఆయాలు యాకాంత, బిబమ్మ గ్రామ మహిళ మౌనిక తో పాటు పాఠశాల విద్యార్థినులు, చిన్నారులు, గ్రామ పెద్దలు సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

## సంబరంగా పువ్వుల పండగ



**ఇనుగుర్తి,అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బ్రతుకమ్మ ముందస్తు సంబరాలను ఇనుగుర్తి మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి కోలాటాలతో,ఉయ్యాల పాటలతో సంబరాలు చేసుకున్నారు. మరియు చిన్నముప్పారం లోని శ్రీసాయి పాఠశాలలో విద్యార్థులు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ చిన్నారకట్టయ్య, టీచర్స్ శిరీష,అప్సర, నవ్య, శ్రీలత మరియు శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కాలేరు శ్రీను,ప్రిన్సిపల్ ఉమ్మగాని హరిప్రసాద్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దవంగర ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**పెద్దవంగర, అక్టోబర్ 09 ప్రజాజ్యోతి:** పెద్దవంగర మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పగిడిపాల వెంకన్న

### హోల్‌సేల్ ధరలకు చికెన్ విక్రయం.

### డోర్ డెలివరీ సౌకర్యం కూడా అందుబాటులోకి.



డోర్నకల్ అక్టోబర్ 9 ప్రజా జ్యోతి:– డోర్నకల్ మండలం, గొల్లచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మదీనా చికెన్ షాపును ఘనంగా ప్రారంభించారు. షాపు యజమాని మొహమ్మద్ వజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పగిడిపాల వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు చికెన్ కొనుగోళ్లలో మరింత సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మదీనా చికెన్ షాపును ఏర్పాటు చేసినట్లు యజమాని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా హోల్‌సేల్ ధరలకు చికెన్ అందించడంతో పాటు, వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డోర్ డెలివరీ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, వినియోగదారుల ఆదరణ పొందేలా వ్యాపారాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన మొహమ్మద్ వజీర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోనే చికెన్ కొనుగోలు చేసే సౌకర్యం అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హోల్‌సేల్ ధరలకు చికెన్ విక్రయం, ఇంటి వద్దకే డెలివరీ వంటి సౌకర్యాలు వినియోగదారులకు అందుబాటులో ఉండటం వల్ల కొనుగోళ్లు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లచర్ల గ్రామ మాజీ సర్పంచ్ సాంబిరెడ్డి, మహబూబాబాద్ జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, పలువురు గ్రామస్థులు, వ్యాపారులు, స్నేహితులు పాల్గొని నూతన షాపు యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. మదీనా చికెన్ షాపు వ్యాపారంలో అభివృద్ధి సాధించి, వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన తో పాటుబిసి కుల జన గణన చేయాలి.

### (జిల్లా మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన బిసి హక్కుల సాధన సమితి నాయకులు.)

### గజవెల్లి అను ప్రసాద్, నరసింహా రాములు



**రాయ పర్తి, అక్టోబర్ 9 ప్రజా జ్యోతి** అక్టోబర్ 16న వరంగల్ పట్టణం శివనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో జరగనున్న బిసి హక్కుల సాధన సమితి 2వ మహాసభల గోడ ప్రతులను రాయపర్తి మండలం తిరుమలాయపల్లిలో గౌరవాధ్యక్షులు గజవెల్లి అను ప్రసాద్ ,గద్దం. నర్సింహరాములు,ముద్రబోయిన ఉప్పలయ్య బొమ్మెర అశోక్ మేరుగు రంజిత్ గోదారి రాములు మచ్చ రమేష్ ఆవునూరి ఎల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అను ప్రసాద్ మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కలతో పాటు బిసి కులాల వారిగా జనాభా లెక్కలు తీయాలని, ఒక్కో కులానికి ఒక్కో యూనిక్ నెంబర్ ఇవ్వాలనీ బిసిల జనాభా లెక్కల ప్రకారం విద్య ఉద్యోగ, రంగాల్లో స్థానిక సంస్థలలో అసెంబ్లీలో పార్లమెంటులో బడ్జెట్లో బిసిల వాటా బిసిల కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ హక్కులు సాధించకపోతే రాబోయే రోజుల్లో బిసిల అస్థిత్వం దెబ్బతింటుందన్నారు. హక్కుల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొనే లక్ష్యంతో రాజకీయ పార్టీలకు అతీతంగా 12 మండలాల నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు హాజరు కాబోతున్నారన్నారు. ఈ మహాసభల విజయవంతానికి పోస్టర్ లు, మైక్ ప్రచార జాత వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ఈ మహాసభలను బిసిలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల సోమశేఖర్ వేముల జెనార్ధన్ దొంతరబోయిన వెంకటయ్య సోమయ్య ముద్ర బోయిన వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మహా దివ్య పడిపూజ మహోత్సవం

### వైభవంగా అయ్యప్పస్వామి పల్లకిసేవా,అన్నప్రసాద వితరణ

### వేంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని ఆలయానికి అందజేత





**నర్సంపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో సాఫ్ట్ వేర్ కంపెనీల ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నర్సంపేట మున్సిపాలిటీ పరిధి ముత్తోజిపేట గ్రామానికి చెందిన పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ రావు దంపతులు అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు,పంబా ఆరాట్టు,పల్లకిసేవా నిర్వహించారు.అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 21 వ ఉత్తర ఫల్గుణ నక్షత్ర పడిపూజ మహోత్సవం నిర్వహించగా ఈ మహా దివ్య పడిపూజ మహోత్సవం,అన్నప్రసాద వితరణ దాతగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ రావు దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యస్వామికి అష్టాభిషేకాలు, మహా కళాశాభిషేకం,పుష్పాభిషేకం అంగరంగ వైభవంగా చేపట్టారు. దేవాలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా మంత్రోచ్ఛారణలతో జరిగిన మహోత్సవం భక్తి శ్రద్ధలతో జరిగింది.ఈ నేపథ్యంలో అయ్యప్పస్వామి,వివిధ దేవతామూర్తుల భజనలు, శరణుఘోషతో ఆలయ ప్రాంగణం అయ్యస్వామి నామస్మరణతో మారుమ్రోగింది.దేవాలయం పదునెట్టాంబడిపై చేపట్టిన పడిపూజ దివ్యకాంతుల్లో మణికంఠస్వామి దర్శనమివ్వగా భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. కళ్యాణరాముడు, సురేష్,రంగనాథ్ బృందం భజనలు ఎంతగానో అలరించాయి.అనంతరం నవీన్ కుమార్ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ కమిటీతో కలిసి ప్రారంభించారు. మాడవీధుల్లో అయ్యప్పస్వామి ఊరేగింపు. పడిపూజ అష్టాభిషేకాల నేపథ్యంలో అయ్యప్పస్వామిని పల్లకిలో దేవాలయ మాడవీధుల్లో మంగళ వాయిద్యాలు,నృత్యాలతో ఊరేగించగా పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు పాల్గొన్నారు.అయ్యప్ప దేవాలయానికి వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని ట్రస్ట్ కమిటీకి పడిపూజలో అందజేశారు.శాశ్వత స్థలదాతగా 11 లక్షల విరాళాన్ని ప్రకటన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా శాశ్వత తలదాతగా పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు రూపాయలు 11 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు దేవాలయ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ విరాళాన్ని ఎమ్మెల్యే దొంతి చేతుల మీదుగా అందజేయనున్నట్లు నవీన్ కుమార్ ప్రకటించారు.అయ్యప్ప దీక్ష, భగవంతుని నమ్మకంపై ప్రజల్లో సన్మార్గంపై నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సైఫా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్,స్థల దాతలు చెంచారావు,సాంబయ్య గౌడ్, రాజు, శ్రీరామ్ ఈశ్వరయ్య, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ,వీణ విజేందర్ రెడ్డి,వేముల నవీన్,దూపటి కుమారస్వామి, చిదిరాల రామ్ రెడ్డి,కేశపాక సాంబయ్య,కట్టస్వామి,కత్తి కిరణ్ గౌడ్,గజ్జి రాజు,బనోత్ మైబు,పూలుగుల మాధవ రెడ్డి., గురుస్వాములు సంజీవరావు, నాగరాజు అనిల్ కుమార్,మల్లారెడ్డితో పాటు సుమారు 700 మంది భక్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ హై స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

### జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు.. రావణ దహనం





కాటారం, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణలో పూల బతుకమ్మలతో పండుగ వాతావరణం నెలకొనగా, విద్యార్థుల ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలకు జమ్మి చెట్టును తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పండుగ విశిష్టతను తెలియజేస్తూ రావణ దహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంతో పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొంది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు వారిలో సాంస్కృతిక విలువల పట్ల అవగాహన పెంపొందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**మహాముత్తారం, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** మహాముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను ఏటీడీవో శివకృష్ణ, హెచ్‌ఎం స్వరూప, ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో అండర్–10 సంవత్సరాల విభాగంలో టి. రంజిత్ 60 మీటర్లు, లాంగ్ జంప్, 200 మీటర్లలో స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు.అండర్–12 సంవత్సరాల విభాగంలో కే. నిరంజన్ 300 మీటర్లలో స్వర్ణ పతకం వి. అనిల్ 60 మీటర్లు, లాంగ్ జంప్‌లో స్వర్ణ, రజత పతకాలు, వి. చరణ్ జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఈనెల 11న ఆసిఫాబాద్ జిల్లా కొమరం భీం స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని పీడీ జితేందర్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీశైలం,పూర్ణచంద్రశేఖర్,రాజు నాయక్, విశ్వనాథం, హెచ్. రాజు, ఏఎన్ఎం రాధిక, కంప్యూటర్ ఆపరేటర్ స్వప్న తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఆనంద రామాలయంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మండల బీజేపీ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక మైన ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన పోరెడ్డి ప్రదీప్ రెడ్డి శ్రీ ఆనంద రామాలయంలో హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆరుట్ల కేశవమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రదీప్ రెడ్డికి యువకులు పెద్దలు సన్మానం చేశారు. అనంతరం బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రదీప్ రెడ్డి నాయకత్వంలో యువకులను బిజెపిలోకి ఎక్కువ సంఖ్యలో చేరుతారని ఆశిస్తున్నామన్నారు. ప్రదీప్ రెడ్డి చురుకైన కార్యకర్త జిల్లా నాయకత్వం ఆలోచించి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముందు ముందు ఇంకా మరెన్నో పదవులు పొందాలని ఆత్మకూరు మండలానికి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల నరేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దినేష్, బిజెపి దామెర మండలం ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, బూత్ అధ్యక్షులు పెండ్యాల సునీల్ రెడ్డి, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, పరికి రాజు, పరశురాం, ప్రశాంత్, బీజేవైఎం నాయకులు బండి రాజశేఖర్, బండి శ్రవన్ కుమార్, పోరెడ్డి సమ్మిరెడ్డి, పరికి దేవేందర్, శివ, బలభద్ర సాయిరామ్, గ్రామ పెద్దలు, యువకులు రితిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థెరిస్సా పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు



**ఆత్మకూరు, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా వేడుకల్లో పాల్గొన్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో పండుగ సందడిని నింపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల్, సిస్టర్ కగ్రేస్ పండేజ్, సిస్టర్ రోస్ మి,ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన సీనినటుడు చంద్రశేఖర్



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయాన్ని శుక్రవారం సినీనటుడు చంద్ర శేఖర్(చత్రపతి శేఖర్) దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమా శంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర,శిల్పకళా వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు.కాగా చత్రపతి, ఈగ,ఆర్ఆర్ ఆర్,మగధీర,సై, సింహాద్రి,అ విక్రమార్కుడు, తదితర సినిమాలలో నటించారు.చత్ర పతి సినిమాతో చంద్రశేఖర్ పేరు చత్రపతి శేఖర్ గా పేమస్ అయ్యారు.అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈఓ ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్,బద్రు,శ్రీనివాస్,పురావస్తు,దేవాదాయ,టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బచ్చన్నపేటలో డ్రగ్ కంట్రోల్ టీమ్ ఆకస్మిక తనిఖీలు





**బచ్చన్నపేట అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి )** వరంగల్ సీపీ ఆదేశాల మేరకు, వరంగల్ డ్రగ్ కంట్రోల్ టీమ్ వారు శుక్రవారం బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బచ్చన్నపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఉన్న పాన్ షాపులు మరియు కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల కోసం తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా, విద్యార్థులకు సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలా, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయించకుండా షాపుల యజమానులకు తగిన సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో బచ్చన్నపేట ఎస్సై శ్రీకాంత్ మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మాన్యశ్రీ కాన్షిరాం వర్ధంతి వేడుకలు,



**శాయంపేట అక్టోబర్ 9 ప్రజా జ్యోతి:** బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్షిరం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సంఘం నాయకులు మారపెల్లి క్రాంత్ కుమార్ మాట్లాడుతూ కాన్షిరాం ఆలోచన విధానాన్ని మనమందరం పాటించాలని తన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని అన్నారు. కాన్షిరాం బహుజన రాజ్యాధికారం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని బహుజనుల ఆత్మ ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు ఒక దళిత బిడ్డ అయినటువంటి బెహన్ జి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేశాడని తెలిపారు. ఈ సమాజంలో అగ్రవర్ణ జాతుల అహంకార రాజకీయ పొకడలతో కింది జాతులను అణచివేస్తున్న క్రమంలో దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించాడాని అన్నారు. మెజార్టీ ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరు కూడా మాన్యవర్ కాన్సిరాం గారి అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం నాయకులు మొగ్గం సుమన్, మారపల్లి విజయ్ కుమార్, మారెపల్లి సుధాకర్, రాజేష్, నాలికె రవీందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం,



**శాయంపేట అక్టోబర్ 9 ప్రజాజ్యోతి** :మండలంలోని పత్తిపాక గ్రామంలో మహిళ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా మహిళలు ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు.తొమ్మిది రోజుల వేడుకలు ముగియడంతో ఐజల్ వాటర్ ప్లాంట్ సమీపంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు చేసి, మేళతాళాల నడుమ నిమజ్జనం చేశారు.
దీంతో బొడ్డెమ్మ పాటలు, సంప్రదాయ కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు డిజిటల్ లైబ్రరీ ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి ప్రారంభించారు.గ్రంథాలయంలో అందుబాటులో లేని పుస్తకాలను సైతం డిజిటల్ లైబ్రరీ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా చదువుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. వివిధ భాషలకు చెందిన పుస్తకాలు, అధ్యయన సామగ్రిని డిజిటల్ రూపంలో అందుబాటులోకి తెచ్చుకోవచ్చన్నారు. ప్రభుత్వం అనేక పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ–లైబ్రరీ నిరుద్యోగ యువతకు గొప్ప వరమని పేర్కొన్నారు.గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తోందని, జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా ఎస్పీ సంకీర్త్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య ప్రజాప్రతినిధులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పసరలో ఘనంగా ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకలు

### సబ్ పోస్ట్ మాస్టర్ బీరెల్లి రమేష్ ను సన్మానించిన సిబ్బంది



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకలను పసర గ్రామ తపాలా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పసర సబ్ పోస్ట్ మాస్టర్ బీరెల్లి రమేష్ ను బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు,సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పసర సబ్ పోస్ట్ మాస్టర్ బీరెల్లి రమేష్ మాట్లాడుతూ..భారత తపాలా శాఖ సమాజానికి చేసిన సేవ అనిర్వచనీయమని అన్నారు.స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నేటి డిజిటల్ యుగం వరకు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పోస్టల్ శాఖ పనిచేస్తోందన్నారు. ఒకప్పుడు ఉత్తరాల ద్వారా కుటుంబాలను, సరిహద్దుల్లోని సైనికులను కలిపిన ఘనత తపాలా శాఖదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పసర సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిపిటీఎఫ్ కొడకండ్ల మండల అధ్యక్షుడిగా వి. వెంకన్న




**కొడకండ్ల, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొడకండ్ల మండల అధ్యక్షుడిగా జడ్పీహెచ్ఎస్ కొడకండ్ల ఉపాధ్యాయుడు వి. వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షుడు ఎన్. ఎన్ రాజు హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎం.పీ.పీ.ఎస్ జి.బి తండా ఉపాధ్యాయుడు సి.హెచ్. రామనాథ్, ఉపాధ్యక్షులుగా ఎన్. రాంబాబు, ఎం. రాజ్యలక్ష్మి, డి.దశరథ, కార్యదర్శులుగా బి. మానక, యు. సుజాత, ఎం. గవాస్కర్, జిల్లా కౌన్సిలర్ గా ఎం. వెంకటయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం. శ్వేత, అకాడమిక్ సెల్ కన్వీనర్ గా టి. సుజిత్ కుమార్, జీవోల కమిటీ కన్వీనర్ గా పి. సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి నివేదిక తెప్పించి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మూడు డి.ఏ లను విడుదల చేయాలని, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని, సర్వీసు రూల్స్ సమస్యలు పరిష్కరించి, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నాయి బ్రాహ్మణ సమస్యలను పరిష్కరించాలి

### ములుగు పట్టణ అధ్యక్షుడు అన్నం తిరుపతి



**ములుగు అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):** నాయి బ్రాహ్మణుల సేవలను ప్రభుత్వాలు గుర్తించి అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ములుగు పట్టణ అధ్యక్షుడు అన్నం తిరుపతి డిమాండ్ చేశారు.శుక్రవారం ములుగు పట్టణంలో నాయి బ్రాహ్మణ సంఘం సమావేశం అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణంలో నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం కేటాయించిన స్థలం అక్రమణకు గురైందని,ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.అలాగే రాబోయే మినీ మేడారం జాతరలో నాయి బ్రాహ్మణులకు ఉచిత గుర్తింపు కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ గౌరవ అధ్యక్షుడు ముత్యాల రవి, ఉపాధ్యక్షుడు ముత్యాల రాకేష్,ప్రధాన కార్యదర్శి చిక్కుల రాకేష్, కార్యదర్శులు మురారి రమేష్,ఓదెల నర్సన్న, కోశాధికారి మొగిలిచర్ల రమేష్,ప్రచార కార్యదర్శి కోటినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల కొడకండ్లలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కొడకండ్ల, అక్టోబర్ 09 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ కొడకండ్ల లో ముందస్తుగా శుక్రవారం బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, పూల పండుగ విశిష్టతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మసురం వినోద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్, ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత,మౌనిక, సుమలత, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తెలంగాణ పండుగలు, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పాఠశాల, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు బలోపేతమవుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# ఎస్పీ అదేశాలతో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు

### మల్లంపల్లిలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు
### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
### డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించిన ఎస్సై చంద్ర శేఖర్





ములుగు జిల్లా మల్లంపల్లి మండలం శ్రీనగర్ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకేన్ ఆదేశాలతో ఇసుక లారీల అతివేగం,డ్రైవర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయడంలో భాగంగా ముమ్మర తనిఖీలు చేపట్టామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మల్లంపల్లి శ్రీనగర్ ప్రధాన రహదారిపై వెళ్తున్న ఇసుక లారీలను ఆపి తనిఖీ చేశారు.స్పీడ్ లిమిట్ దాటి వెళ్తున్న లారీలను గుర్తించి కేసులు నమోదు చేయడంతోపాటు,కొంత మంది లారీ డ్రైవర్లు మద్యం సేవించి,అతివేగం తో వాహనాలునడుపుతూ ప్రజల ప్రాణాలకు ఆటంకం కలిగేలా ప్రవర్తిస్తున్న తీర్పు అడ్డుకట్ట వేసే ఉద్దేశంలో భాగంలోనే వాహన తనిఖీలు చేపట్టామని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ఇసుక లారీల అతివేగమేనని,ఇకపై స్పీడ్ లిమిట్ దాటితే లారీలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.లారీలకు తప్పనిసరిగా స్పీడ్ లాక్ ఉండాలని,డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపద్దని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతిరోజు తనిఖీలు కొనసాగుతాయని,ప్రజల భద్రతే తమ లక్ష్యమని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# కేసిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**బచ్చన్నపేట అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి )** బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు విద్యార్థులు పొద్దున్నే బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణంలో పెట్టి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీ మరియు బైరగోని రాము, ఆధ్వర్యంలో అందంగా పేర్చుకొచ్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఫస్ట్ ప్రైస్ బైరగోని సాన్విక, గెలుపొందగా సెకండ్ ప్రైస్ మేడోజు నితిన్ చారి లకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరు ఠాణాలో సీపీ తనిఖీ

### పోలీసుల పనితీరును పరిశీలించిన సీపీ






**భీమదేవరపల్లి అక్టోబర్ 09 ప్రజా జ్యోతి :** ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఐపీఎస్ పోలీసు సిబ్బందికి స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే పోలీసుల ప్రధాన బాధ్యతని, ప్రజాసేవలో నిర్లక్ష్యానికి తావుండకూడదని సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ముల్కనూరు పోలీస్‌స్టేషన్‌ను సీపీ తనిఖీ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత పూలమొక్క అందించి ఆమెకు స్వాగతం పలికారు. ఎస్సై ఎం. రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి సైతం పోలీసులను ఆశ్రయిస్తారని, అలాంటి వారిని నిర్లక్ష్యం చేస్తే వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతుందని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకొని, బాధితులతో మర్యాదగా వ్యవహరించి, చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ పోలీసులపై విశ్వాసం పెంపొందించాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు.కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్‌రెడ్డి, ఎల్కతుర్తి సీఐ కె. శ్రీను, ఎస్సై ఎం. రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ మోడల్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 09 ప్రజా జ్యోతి :** ముల్కనూరులోని న్యూ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బేరె యాదగిరి విద్యార్థినులతో కలిసి ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్, డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజ్ కుమార్





**భీమదేవరపల్లి అక్టోబర్ 09 ప్రజా జ్యోతి :** భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ (రిజి. నం. 629/2022) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు మాడుగుల సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా మాడుగుల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా గౌడ చంద్రబాబు, కోశాధికారిగా వుడుత శ్రీనాథ్, కార్యదర్శిగా కనకం వెంకటేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మేకల శ్యామ్, మాట్ల హరికుమార్, వెంకటేష్, సభ్యులుగా కడారి బాబు, రజినీకాంత్, అఖిల్, సంజీవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. విధి నిర్వహణలో జర్నలిస్టులకు ఎదురయ్యే సమస్యలు, దాడులపై సంఘటితంగా స్పందించి అండగా నిలుస్తామన్నారు. ప్రెస్ క్లబ్‌ను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి వేదికగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తెచ్చి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# యువత చదువుతో పాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలి**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**









**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** యువత చదువుతోపాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు.నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో శుక్రవారం టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై న మంత్రి అన్ని స్టాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 142కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రారంభంలో రూ.10 వేల నుంచి రూ.20 వేల వేతనంతో ఉద్యోగంలో చేరినా, అనుభవం, నైపుణ్యాలను పెంచుకుంటే రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వేతనం పొందే అవకాశాలు ఉంటాయన్నారు. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అర్హతలతో పాటు నైపుణ్యాలు ఉన్నప్పుడే మెరుగైన ఉద్యోగాలు, పదోన్నతులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.జాబ్‌మేళా ప్రారంభమైన రెండు గంటల్లోనే 600 మందికి పైగా యువత ప్రాథమికంగా ఎంపికైనట్లు మంత్రి వెల్లడించారు. కొన్ని కంపెనీలు ఒక్కొక్కటి 100 నుంచి 400 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి నిరుద్యోగ యువతకు మెగా జాబ్‌మేళా గొప్ప అవకాశమన్నారు. సుమారు 10 వేల నుంచి 12 వేల వరకు ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టాస్క్ ద్వారా జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థ సహకారంతో శిక్షణ కేంద్రానికి విశాలమైన హాలు, ఏసీ వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు 142కు పైగా కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. స్థానికంగానే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున యువత తమ అర్హతలకు తగిన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకీర్త్, టాస్క్ సీఈఓ ప్రదీప్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్,అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు

**డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే వాహన యజమానులదే బాధ్యత**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజలకు కూడా సమిష్టి బాధ్యత**

**వాహనాలను నిర్లక్ష్యంగా నడిపే వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసేలా వెసులుబాటు**

**ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరడమే పోలీసులు అంతిమ లక్ష్యం**

**ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో ఇసుక లారీల ద్వారా జరుగుతున్న అతివేగ ప్రయాణం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,రహదారులపై అక్రమ పార్కింగ్ వంటి ఉల్లంఘనలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.ప్రజల ప్రాణ భద్రతకు విఘాతం కలిగించే విధంగా వాహనాలు నడిపినా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా లారీలను నిలిపినా సంబంధిత వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ తెలిపారు. అదేవిధంగా ఇసుక లారీ డ్రైవర్లు నిర్దేశిత వేగ పరిమితులను తప్పని సరిగా పాటించాలని, నిర్లక్ష్యంగా లేదా ప్రమాద కరంగా వాహనాలు నడపవద్దని సూచించారు. ముఖ్యంగా జనావాస ప్రాంతాలు,ప్రధాన రహదారులు,విద్యా సంస్థలు,రద్దీగా ఉండే కూడళ్ల వద్ద అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని ఆదేశించారు. అదేవిధంగా రహదారులపై ప్రధాన కూడళ్ల వద్ద, ప్రజలకు,ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా ఇసుక లారీలను అక్రమంగా పార్కింగ్ చేయవద్దని, వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా ఇసుక లారీల యజమానులు తమ డ్రైవర్లకు రహదారి భద్రతా నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చొరవ తీసుకోవాలని అన్నారు. ఇట్టి నిబంధనలను ఉల్లంఘిస్తే ఆయా వాహన డ్రైవర్లతో పాటు యజమానులను కూడా బాధ్యులను చేస్తామని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను చట్ట ప్రకారం సీజ్ చేస్తామని హెచ్చరించారు.డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపకూడదని,నిర్లక్ష్యం వేరొకరి ప్రాణాలకు అపాయం కలిగించకూడదని హెచ్చరించారు.ములుగు జిల్లాలోకి వచ్చి వెళ్లే ప్రతి లారీని తనిఖీ చేయడం జరుగుతుందని డ్రైవర్లు తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడితే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు.ప్రజలు కూడా ఎవరైనా వ్యక్తులు తాగి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించిన,ఏదైనావాహనం నిర్లక్ష్యంగా,ప్రజలకు హాని కలిగించేలా నడుపుతున్నట్లు చూసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. తద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు ములుగు జిల్లాలోని సంబంధిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి,డ్రంక్ అండ్ డ్రైవ్,అతివేగం,నిర్లక్ష్యపుడ్రైవింగ్,అక్రమపార్కింగ్‌కు పాల్పడే వారిపై వర్తించే చట్టాల ప్రకారం జరిమానాలు విధించడం తోపాటు అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రహదారి భద్రతను పరిరక్షించడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, ప్రమాదాలను నివారించడమే ములుగు జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని,ప్రజల భద్రతకు భంగం కలిగించే ఎలాంటి ఉల్లంఘనలనూ సహించేది లేదని,ఇసుక లారీ యజమానులు, డ్రైవర్లు పోలీస్ శాఖకు సహకరిస్తూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు కూడా రోడ్డు భద్రతలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌తో విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకతకు ప్రోత్సాహం

**పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో భారత్ రంగోలి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో బిజెపి మండల కన్వీనర్ మంద మహేష్ అధ్యక్షతన భారత్ రంగోలి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు, జిల్లా కార్యదర్శి జట్టబోయిన సాంబయ్య, బీజేవైఎం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఉడుత నాగరాజు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, హాజరైనారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎరుకల గణపతి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారిలో ఆత్మవిశ్వాసం, జాతీయ భావాలను పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు తమ ప్రతిభను విద్యా రంగంతో పాటు సామాజిక సేవలోనూ ప్రదర్శిస్తూ, భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాదాసు మొగిలి వార్డు సభ్యులు ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రమేష్ సీనియర్ నాయకులు సోమ దామోదర్ బీజేవైఎం కన్వీనర్ భాష వేణి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నారాయణ హైస్కూల్లో వైభవోపేతంగా ముందస్తు బతుకమ్మ పండుగ సంబురాలు





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వ పండుగ బతుకమ్మను ఉద్దేశించి అక్టోబర్ 10 నుండి 23 రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గణపురం మండలం కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ నందు విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో ఉపాధ్యాయినిలు, పాఠశాల విద్యార్థినిల విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో మధురానుభూతిని పొందుతూ మమేకమై బతుకమ్మ చరిత్రను, ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహం కేరింతలతో, కోలాహలం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి మరియు కరస్పాండెంట్ పోతుగంటి శశిధర చారిమాట్లాడుతూ ఈ యావత్ ప్రపంచంలో ప్రకృతిని, పూలను ఆరాధించే ఏకైక పండుగను తెలంగాణ ప్రజలు మాత్రమే కలిగి ఉన్నారని ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ మరియు ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు ,భక్తి, భయం కలగలిసిన పండుగ అని ఎన్నో శతాబ్దాలుగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఆశ్వీయుజ మాసంలో పూలు వికసించి జలవనరులు సమృద్ధిగా పొంగి భూమితో, జలంతో మానవ అనుబంధాన్ని సంబురంగా జరుపుకోబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ పోతుగంటి స్వప్న చారి ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంజిఎం స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09** గణపురం మండలంలోని చెల్పూర్ ఎంజిఎం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 22 వరకు 13 రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో చెల్పూర్ లోని ఎంజిఎం పాఠశాలలో విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మ ని తయారు చేసి కోలాటాలతో, చప్పట్లతో, పాటలతో ఉపాధ్యాయినిలు విద్యార్థులతో మమేకమై బతుకమ్మ చరిత్రను, ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహంగా కేరింతలతో కోలాహలం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ యావత్ ప్రపంచం లో ప్రకృతిని, పూలను ఆరాధించే ఏకైక పండుగను తెలంగాణ ప్రజలు మాత్రమే కలిగి వున్నారని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భయం, భక్తి కలగలిసిన పండుగ అని ఎన్నో శతబ్దాలుగా ఈ పండుగను భక్తి శ్రద్దలతో అశ్వయుజ మాసం లో పూలు వికసించిన జలవనరులు సమృద్ధిగా ఉన్నపుడు భూమితో, జలం తో మానవ అనుబంధాన్ని సంబురంగా జరుపుకోబడుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, సిలివేరి శ్రీనివాస్, గ్యాదంగి రమాదేవి, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకి ఏర్పాటు,



**శాయంపేట, అక్టోబర్ 9 ప్రజా జ్యోతి:** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను శాయంపేట మండలానికి చెందిన ఎస్ పి టి యూత్ సభ్యులు ఘనంగా చేయడానికి సన్నాహకంచేస్తున్నారు. ఎస్ పి టి యూత్ ఆధ్వర్యంలో చేస్తున్న ఉత్సవాలకు అందరూ సహకరించాలని కోరారు.స్థానిక ఎస్సై పరమేశ్వర్, సర్పంచ్ ఉమా రవిపాల్, ఏఎంసి వైస్ చైర్మన్ రవీందర్ ఈ సందర్భంగా పలువురు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. గ్రామంలోని యువకులు పెద్దలు గ్రామస్తులు అక్టోబర్ 10న జరిగే ఆగమన యాత్రకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో ఘనంగా ప్రీ-బతుకమ్మ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09** గణపురం మండల కేంద్రం లోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ శుక్రవారం ప్రీ-బతుకమ్మ వేడుకలను ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పాఠశాలకు తీసుకువచ్చారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి మధురమైన పాటలు, ఆనందోత్సాహాలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వైభవం ఈ వేడుకల్లో ప్రతిబింబించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. కృష్ణ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, ప్రకృతితో దానికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఈ పండుగ పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనను పెంపొందిస్తుందని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేస్తుందని తెలిపారు. మన ఆరోగ్యం, శ్రేయస్సు, భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ పి. శివశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను






గౌరవిస్తూ, వాటి విలువలను భావితరాలకు అందించాలని సూచించారు.పాఠశాల డైరెక్టర్లు ఎల్. యాదగిరి, శ్రీ ఎస్. జగన్ రెడ్డి మాట్లాడుతూ, పండుగలు మన జీవితాల్లో క్రమశిక్షణ, ఆరోగ్య స్పృహ, ఐకమత్యం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. సంప్రదాయ పండుగల వేడుకలు కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, మనుషుల మధ్య ఆప్యాయత, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు సుష్మ, సరిత, రాధిక, గీత, సుప్రియ, సోనీ, సుమలత, బిందు, వరలక్ష్మి, శ్రావంతి, స్వప్న, శ్వేత పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వివిధ రకాల రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వేడుకలు కనులపండువగా సాగాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, తెలంగాణ సంస్కృతి మరియు సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించారు.తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, విద్యార్థుల్లో సంప్రదాయ విలువలను పెంపొందించడానికి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ చేస్తున్న కృషికి ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయి. ఆనందోత్సాహాల మధ్య ప్రీ-బతుకమ్మ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# వానాకాలం పంటలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

**యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలి**
**సీఎస్ సంజయ్ జాజు**

**వరంగల్ కలెక్టరేట్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి):** వర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో వానాకాలం పంటల పరిస్థి తులను నిరంతరం పర్యవేక్షిం చాలని, యాసంగి సాగు ప్రణా ళికను నీటి లభ్యతకు అనుగు ణంగా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వర్షపాతం, పంటల పరిస్థితులు, యాసం గి సాగు ప్రణాళిక, తాగునీటి సరఫరా, ఉపాధి పనులు,జల సంరక్షణ చర్యలపై సమీక్షించా రు. వర్షపాత లోటుతో దెబ్బ తింటున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతుల కు





అవసరమైన సలహాలు అందించాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి ప్రత్యా మ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నా రు. ప్రజలకు నిరంతర తాగు నీటి సరఫరా అందించడంతో పాటు, ఉపాధి హామీ పనుల ను వేగవంతం చేయాలని, చెరువుల పూడికతీత, ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్ట ర్ సత్య శారద పాల్గొన్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వ హించిన కలెక్టర్, కాలానుగు ణ పరిస్థితులకు అనుగుణం గా రైతులకు, ప్రజలకు అవ గాహన కల్పించాలని ఆదే శించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్, డీఆర్వో విజయ లక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు వేళాయే!

**పూల పండుగకు ముస్తాబవుతున్న పల్లెలు..**
**ఆడపడుచుల్లో వెల్లివిరుస్తున్న ఉత్సాహం**

**పర్వతగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందడి పల్లెల్లో మొదలుకానుంది. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చేందుకు మహిళలు, యువతులు ఆసక్తి చూపుతున్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి గౌరమ్మకు పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**పల్లెల్లో పండుగ వాతావరణం**

పర్వతగిరి మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆడపడుచులు సిద్ధమవుతున్నారు. సాయంత్రం వేళ గ్రామాల్లోని కూడళ్లు, ఆలయాల పరిసరాలు, అందుబాటులో ఉన్న బహిరంగ





ప్రదేశాల్లో మహిళలు ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. బతుకమ్మ పాటలతో పల్లెల్లో సందడి నెలకొననుంది.సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాలను నేటి యువత కూడా కొనసాగించడం విశేషం.

**సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యం**

తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మకు విశిష్ట స్థానం ఉంది. సంప్రదాయ నైవేద్యాలను సమర్పించి, ఆటపాటలతో గౌరమ్మను పూజించి, అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. పండుగను ప్రశాంతంగా, ఐకమత్యంతో నిర్వహించుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం అమలులో హనుమకొండ జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు..

**గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..**
**పిఐఓలు, అప్పీలేట్ అథారిటీల నిబద్ధతతోనే గుర్తింపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమాచార హక్కు వారోత్సవాలు--2026 కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమలులో జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడం సంతోషకరమన్నారు. ప్రజాకేంద్రిత పాలన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ అవార్డు ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పారదర్శకమైన పరిపాలన కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు.
సమాచార హక్కు చట్టం అమలులో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, అప్పీలేట్ అథారిటీలు నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లే హనుమకొండ జిల్లాకు ఈ గుర్తింపు లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవార్డు సాధనలో భాగస్వాములైన వివిధ



శాఖల అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికి జిల్లా అధికారులు, సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

**విద్యార్థులకు అండగా ప్రభుత్వం ప్రభుత్వ యూనిఫాం పంపిణి**
**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**



**గణపురం ప్రజాజ్యోతి 09**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అందించిన యూనిఫాంలను శుక్రవారం గణపురం ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భరత్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ములుగు ఏరియా ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు

**హాజరై మాట్లాడిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.చండీశ్వరిదేవి**






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యర్యంలో శు క్రవారం ముందస్తుగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకార్యదర్శి కె.చండీశ్వరిదేవి పాల్గొని మాట్లాడారు.ఈసందర్భంగా కే.చండీశ్వరి దేవి మాట్లాడుతూ.. జీవితంలో ప్రతి ఒక్కరూ భావోద్వేగాలను నియంత్రించు కోవాలని సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని,మాదక ద్రవ్యాల వినియోగంతో మానసికఅనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, మద్యపానం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత సలహాలు సూచనలు అందజేస్తామన్నారు.ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచు కోవాలని అన్నారు ఈసందర్భంగా మానసిక నిపుణుల ద్వారా ఉచిత కౌన్సిలింగ్ కొరకు టోల్ ఫ్రీ నెంబర్ (14416)పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కొండి రవీందర్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,ఇంచార్జిసూపరిండెంట్ డాక్టర్ ఏ.బిక్షపతి రావు,డిప్యూటీ ఆర్ఎంఓ.ఎల్ కపూర్,ప్రొఫెసర్ టి.గౌతం,డాక్టర్లు,నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మపూర్ కు చెందిన వ్యక్తి అదృశ్యం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన మోహన్ కృష్ణ వయసు (44) అనే వ్యక్తి ఈ నెల 8వ తేదీన కనిపించకుండా పోయినట్టు కొత్త వడ్ల రాజేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పై వ్యక్తి ఆచూకీ తెలిపిన వారు లేదా సమాచారం ఉన్నవారు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సాంబమూర్తి అన్నారు.

# శ్రీ నేతాజీ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సంప్రదాయ పూలతో సంబరంగా వేడుకలు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 09** గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటుతూ పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొనగా, విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.

# దర్జాగా మట్టి దందా!

**అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు**

**టిప్పర్లతో తరలింపు.. చోద్యం చూస్తున్న అధికారులు!**

**ధర్మసాగర్ అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి:** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో అక్రమ మట్టి, మొరం తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మండలంలోని తాటికాయల గ్రామంలో పట్టపగలే మట్టి తవ్వకాలు చేపడుతుండగా, దేవనూరు ప్రాంతంలోని ఇనుపరాతి గట్ల వద్ద రాత్రివేళల్లో మొరం తవ్వకాలు జరుపుతూ టిప్పర్ల ద్వారా తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు చేపడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా తవ్వకాలు, తరలింపు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తవ్వి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తవ్వకాలపై విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాలు

**రీజియన్ చైర్మన్ లయన్ జైన రమేష్**

**జనగామ, అక్టోబర్ 09 ( ప్రజాజ్యోతి) :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్, రీజియన్ 6 -- జనగామ జైనాస్ రీజియన్ ఆధ్వర్యంలో విజన్ అవేర్‌నెస్ మంత్ సందర్భంగా జనగామ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జనగామలోని ఆయుష్మాన్ హాస్పిటల్‌లో శిబిరాల ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి మార్గదర్శకత్వంలో, పూర్వ జిల్లా గవర్నర్, రీజియన్ అడ్వైజర్ లయన్ కన్నా పరశురాములు ముఖ్య అతిథిగా పాల్గొనగా, రీజియన్ చైర్మన్ లయన్ జైన రమేష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ శిబిరాల ద్వారా ప్రతిరోజూ సుమారు 500 నుంచి 600 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల్లో కంటి శుక్లం ఉన్నట్లు గుర్తించిన వారిని హనుమకొండలోని సంబంధిత ఆసుపత్రులకు పంపించి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు



వెల్లడించారు. ఈ శిబిరాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు కంటి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. రీజియన్ పరిధిలోని అన్ని లయన్స్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎడమ సంజీవ రెడ్డి, లయన్ తీరుపల్లి కృష్ణారెడ్డి, జిల్లా మార్కెటింగ్ చైర్మన్ లయన్ కృష్ణజీవన్ బజాజ్, జోన్ చైర్మన్ లయన్ రవి నాయక్, లయన్ కన్నా శ్రీనివాస్, ఆబాద్ క్లబ్‌కు చెందిన లయన్ రేణికుంట కృష్ణ, సూర్య క్లబ్ అధ్యక్షుడు లయన్ నాగంపల్లి శ్రీనివాస్, లయన్ పానుగంటి యాదగిరి, మిలీనియం నుంచి బాల్దే మల్లేశం తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ, జనగామ ఆబాద్, సూర్య, బి-బాయ్స్ క్లబ్‌ల ప్రతినిధులు శిబిరాల ప్రారంభంలో భాగస్వాములయ్యారు. జిల్లాలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించేందుకు మార్గదర్శకత్వం అందిస్తున్న జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డికి, కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన జిల్లా సేవా కార్యక్రమాల చైర్మన్ లయన్ టి. వెంకట్ రెడ్డికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత కంటి పరీక్షల శిబిరాల తేదీలను తెలిపారు. అక్టోబర్ 9 జనగామ -- ఆయుష్మాన్ హాస్పిటల్, అక్టోబర్ 11 న జనగామ -- వైఎస్ఎస్ఆర్ భవన్, బతుకమ్మ కుంట, అక్టోబర్ 12 న కల్లెం, అక్టోబర్ 13 న పెంబర్తి, అక్టోబర్ 14 న కోలుకొండ, అక్టోబర్ 15 న కుందారం, అక్టోబర్ 16 న నవాబుపేట, అక్టోబర్ 17 న నెల్లుట్ల, అక్టోబర్ 18 న బాణాపురం శ్రీ సరస్వతి శిశు మందిర్, జనగామ. మన సేవ మన బాధ్యత. విజన్ ఫర్ ఆల్, సైట్ ఫర్ ఆల్ అనే నినాదంతో ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు రీజియన్ చైర్మన్ లయన్ జైన రమేష్ తెలిపారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**జనగామ డిపోలో 59 ఓట్ల మెజారిటీతో ఎన్ఎంయూ విజయం**

**రాష్ట్రస్థాయిలో ఎంప్లాయీస్ యూనియన్‌కు 100 ఓట్ల మెజారిటీ**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 ( ప్రజాజ్యోతి) :** ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన యూనియన్లు విజయం సాధించడంతో శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్మికులు, యూనియన్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ ఆర్టీసీ డిపోలో బీఆర్ఎస్ మద్దతున్న టీజీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ 59 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం సంతోషకరమన్నారు. రాష్ట్రస్థాయిలో టీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 100 ఓట్ల మెజారిటీ సాధించిందని పేర్కొన్నారు. కార్మికులు తమ ఓట్ల ద్వారా యూనియన్లపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్మికుల ప్రయోజనాల కోసం పోరాడే సంఘాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని



తెలిపారు. కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నాయకులు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు.

# తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ "బతుకమ్మ" పండుగ..

**పార్వతమ్మ గూడెం సర్పంచ్ ఎదల్ల పూలమ్మ.**

**ముందస్తు బతుకమ్మలతో శోభిల్లిన మోడల్ స్కూల్ జిజేసి కళాశాలలు పాఠశాలలు.**

**నెల్లికుదురు, అక్టోబర్ 09,(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంస్కృతికసంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని పార్వతమ్మ గూడెం సర్పంచ్ ఎదల్ల పూలమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని పార్వతమ్మ గూడెం, నరసిం హుల గూడెం,శ్రీరామగిరి, స్టానిక మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోవిద్యార్థినీ ,విద్యార్థులతో ఉపాధ్యాయులు ముందస్తు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలు పేర్చిన అనంతరం ఆట, పాటలతో ఉత్సాహంగా గడిపారు. సర్పంచ్ పూలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. పద్మావతి మాట్లాడుతూ, తెలంగాణలో పూలను బతుకమ్మ గా పేర్చి పూజిం చడం , ప్రకృతిని దైవంగా భావించడం ఇక్కడి ప్రజల ప్రత్యేకత అలాగే తెలంగాణ ఆడపడుచులు అంతా కలిసి సంతోషంగా నిర్వహిం చుకు నే వేడుక బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రేపటి తరమైన నేటి విద్యార్థులుదని సూచించారు.ఈకార్యక్రమంలో జీ జే సి నెల్లికుదురు ప్రిన్సిపాల్ కే వీరస్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్రావు,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మర్సకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు శ్రీనివాస్ ప్రకాష్ బాబు కవిరాజు రఘురాం నాగేశ్వరరావు శ్రీనివాస్ రామ్మూర్తి మహేందర్ బాబు సుధాకర్ సతీష్ యాకన్న సుభాష్,శ్రీరామగిరి,పార్వతమ్మ గూడెం,పాఠశాల ప్రధా నో ధ్యాయులు బొమ్మరాతి సాయిలు.హెచ్ నరేంద్ర కుమార్,విద్యార్థినీ, విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు సిహెచ్. హరినాథ్, బి. శ్రీనివాస్, టి. సుకన్య, సిహెచ్ . రమేష్, ఎస్ .వీరేందర్, సంగ శ్రీనివాస్, ఎస్.కె.సయ్యద్ మరియు ఏ. మమత, నాగమని భాస్కర్ ప్రసన్న శశికల సుశెన మురళి పాల్గొన్నారు.











# ప్రజాసేవే పోలీసుల పరమ ధ్యేయం..

**ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..**

**వరంగల్ సీపీ ఎన్. శ్వేతా..**






**వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఐపీఎస్ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రజాసేవే పోలీసుల పరమ ధ్యేయమని, ప్రజల నమ్మకాన్ని పొందేలా విధులు నిర్వహించాలని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ముల్కనూరు పోలీస్ స్టేషన్‌ను సీపీ ఎన్. శ్వేతా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం. రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం కూడా పోలీసులను ఆశ్రయిస్తారని తెలిపారు. అలాంటి సమయంలో వారి సమస్యలను శ్రద్ధగా విని, చట్టపరిధిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అన్నారు. ప్రజలకు సేవ చేయడం పోలీసులకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ మామిడి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ కె. శ్రీను, ముల్కనూరు ఎస్సై ఎం. రాజు, వంగర ఎస్సై దివ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల ఏరియా ఆసుపత్రిలో తొలి శస్త్రచికిత్స విజయవంతం..

**ఆపరేషన్ థియేటర్‌లో వైద్య సేవలు ప్రారంభం..**





**పరకాల, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** పరకాల ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 100 పడకల భవనంలోని ఆపరేషన్ థియేటర్‌లో శుక్రవారం తొలి శస్త్రచికిత్సా సేవలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా అధిక ప్రమాద గర్భధారణకు సంబంధించిన ప్రసవాన్ని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ కృష్ణ తెలిపారు. ఆయన పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వైద్య సేవల్లో గైనకాలజిస్టులు డాక్టర్ కవిత, డాక్టర్ మౌనిక, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నారాయణ రెడ్డి, శిశు వైద్య నిపుణులు డాక్టర్ నవీన్‌తో పాటు నర్సింగ్ సూపరింటెండెంట్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు, ఓటీ అసిస్టెంట్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం

**పర్వతగిరిలో సంప్రదాయబద్ధంగా వేడుకలు.. భారీగా పాల్గొన్న మహిళలు, యువతులు**

**పాటలు, పూజలతో మార్మోగిన మండల కేంద్రం..**

**ఆచార సంప్రదాయాలకు ఘనంగా వీడ్కోలు**



**పర్వతగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలో బొడ్డెమ్మ నిమజ్జన వేడుకలు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. మహిళలు, యువతులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ పాటలు పాడుతూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ వేడుకల్లో మహిళలు భక్తితో పాల్గొని, ఆచార సంప్రదాయాలను కొనసాగించారు. పూజల అనంతరం బొడ్డెమ్మను నిమజ్జనం చేసి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మహిళలు, యువతుల సందడితో పర్వతగిరిలో పండుగ శోభ సంతరించుకుంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. బొడ్డెమ్మ వేడుకలు గ్రామీణ సంస్కృతికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# బైక్ స్కిడ్‌తో యువకుడికి గాయాలు

మరిపెడ గురుకులం సమీపంలో రోడ్డు ప్రమాదం

క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది



**మరిపెడ,అక్టోబర్9 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని గురుకులం సమీపంలో శుక్రవారం రాత్రి బైక్ స్కిడ్ కావడంతో ఓ యువకుడు గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే.. మరిపెడ మండలంలోని మాకుల తండాకు చెందిన బాదావత్ రమేష్(32)బైక్‌పై బిరిశెట్టిగూడెం వైపు వెళు _ండగా గురుకులం సమీపంలో బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది.ఈ ప్రమాదంలో రమేష్ తలకు గాయమైంది. సమాచారం అందుకున్న మరిపెడ 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ అనుముల రమణ, పైలట్ బానోత్ రవీందర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసంమహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు.

# యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

చెడు వ్యసనాలకు, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలి

సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలి..

పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**కామారెడ్డి,** విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు, సైబర్ మోసాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను విచక్షణతో వినియోగించాలని, తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, చిన్న వయస్సులోనే తప్పుదోవ పట్టించే అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని పోలీస్ కళాబృందం విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ నేటి సమాజంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**ప్రేమ పేరుతో మోసాలకు గురికావద్దు**

నేటి రోజుల్లో ప్రేమ పేరుతో పరిచయాలు పెంచుకొని యువతను మోసం చేసే ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి విషయాల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కార్యక్రమంలో సూచించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, చిరునామాలు, బ్యాంకు వివరాలు, ఓటీపీలు అందించవద్దని హెచ్చరించారు. తెలియని వ్యక్తులను గుడ్డిగా నమ్మకుండా, అనుమానాస్పద పరిచయాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

**మైనర్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు**

మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, వాహనం నడిపేందుకు చట్టబద్ధమైన వయస్సు వచ్చే వరకు మైనర్లు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు చిన్న వయస్సులోనే వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని వివరించారు.

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పోలీస్ కళాబృందం సభ్యులు వివరించారు. స్నేహితుల ఒత్తిడికి లోనై చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగానికి ప్రోత్సహించినా, వాటి సరఫరాకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మంచి స్నేహాలను ఎంచుకుంటూ క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పడం, నకిలీ బహుమతులు, ఉద్యోగాల పేరుతో వచ్చే సందేశాలను నమ్మడం వల్ల ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని వివరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని బహిరంగంగా పంచుకోవద్దని, నకిలీ ఖాతాలు, తప్పుడు ప్రచారాలు, ఆన్‌లైన్ వేధింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు.

**మహిళల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన**

మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని కార్యక్రమంలో వివరించారు. మహిళలను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నిరోధానికి ఉద్దేశించిన పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను దాచిపెట్టకుండా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల సమస్యలను శ్రద్ధగా వినాలని సూచించారు.ఈ సందర్భంగా షీ టీమ్ విధులు, మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను డబ్ల్యూపీసీ సౌజన్య విద్యార్థులకు వివరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

**పాటలు, ప్రదర్శనలతో చైతన్యం**

పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, ఆయన బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. సాధారణ ఉపన్యాసాలకు భిన్నంగా కళారూపాల ద్వారా వివిధ సమస్యలను వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటించడం, చదువుపై ఏకాగ్రత కలిగి ఉండటం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం వంటి అంశాలను వివరించారు.

మూఢనమ్మకాలకు లోనుకాకుండా ప్రతి విషయాన్ని వివేచనతో ఆలోచించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవడంతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, మానవీయ విలువలను అలవర్చుకోవాలని తెలిపారు. చిన్న వయస్సులో చేసే తప్పులు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ప్రతి అడుగు ఆలోచించి వేయాలని హితవు పలికారు.

**అత్యవసర సమయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలి**

అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112ను సంప్రదించాలని, సైబర్ ఆర్థిక మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని 1908 నంబర్‌కు, మహిళల భద్రతకు సంబంధించిన సహాయం కోసం షీ టీమ్ నంబర్ 8712686094ను సంప్రదించాలని

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

సంబరంగా పువ్వుల పండగ



**ఇనుగుర్తి,అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బ్రతుకమ్మ ముందస్తు సంబరాలను ఇనుగుర్తి మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి కోలాటాలతో,ఉయ్యాల పాటలతో సంబరాలు చేసుకున్నారు. మరియు విజ్ఞాన్ హై స్కూల్లో విద్యార్థులు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. చిన్న ముప్పారం లోని శ్రీ సాయి స్కూల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ చిన్నారకట్టయ్య, టీచర్స్ శిరీష,అప్సర, నవ్య, శ్రీలత, విజ్ఞాన్ పాఠశాలలో ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి, టీచర్స్ చంద్రమోహన్, అనిత,సుజాత,శ్వేత, స్రవంతి మరియు శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కాలేరు శ్రీను,ప్రిన్సిపల్ ఉమ్మగాని హరిప్రసాద్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలను పెంపొందించుటలో "ఎస్ ఏ- బాహ్య మూల్యాంకన" తో సాధ్యం..

విద్యార్థులప్రతిభఅభినందనీయం.

మండల విద్యాశాఖ అధికారి రాందాస్.

9,6 తరగతిలో మండల ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థినిలురాజేశ్వరి,లాలస.





**నెల్లికుదురుఅక్టోబర్ 09, (ప్రజాజ్యోతి):**మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన 6వ, 9వ తరగతుల సమ్మేటివ్ అసెస్‌మెంట్--× బాహ్య మూల్యాంకనఫలితాలు విద్యార్థుల ప్రతిభను, పాఠశాలలవిద్యాప్రమాణాలనుప్రతిబింబిస్తున్నాయనిమండల విద్యాశాఖ అధి కారి రాందాస్ అన్నారు. శుక్రవారంమండలవిద్యాశాఖఅధికారి మాట్లాడుతూ, ఈ పరీక్షలలోసగటు మార్కుల మొత్తం గాతొమ్మిదవ తరగతి లోయోదుగాని రాజేశ్వ రి,ఆరవ తరగతిలో సింగరం లాలసమండలంలోప్రథమస్థానాన్నిపొందారని అన్నారు.విద్యార్థులఅభ్యసనస్థాయినిమరింత మెరుగుపరిచే లక్ష్యంతో మండలవిద్యాశాఖ ఈఫలితాలను సమీక్షిం చిందనిఅన్నారు.9వ తరగ తి ఫలితాల్లో మండలంలోని 7 పాఠశాలలకు చెందిన 255 మంది విద్యార్థులు పాల్గొనగా,మొత్తం సగటు మార్కులు 42.24గా నమోదయ్యాయని, పాఠశాలల వారీగా ఆలేరుజడ్.పి.హెచ్.ఎస్ 52.92 సగటు మార్కులతో మండలంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. సబ్జెక్టుల వారీగా హిందీలో 50.29సగటుమార్కులునమోదయ్యాయి.జడ్.పి.హెచ్.ఎస్ ఆలేరు విద్యార్థిని యెదుగాని రాజేశ్వరి 64.43 సగటు మార్కులతో వ్యక్తిగత ప్రతిభలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి విశేష ప్రతిభ కనబరి చిందని, అదేవిధంగా6వ తరగతి ఫలితాల్లో మండలం లోని 18 పాఠశాలలకు చెందిన 195 మంది విద్యా ర్థుల సగటు మార్కులు 47.86గా నమోదయ్యాయి. ఎంపియుపిఎస్ నరసింహు లగూడెం 60.39 సగటు మార్కులతో మండలంలో మొదటి స్థానాన్ని సాధించిం ది. సబ్జెక్టుల వారీగా హిందీ లో 62.08 సగటు మార్కు లు నమోదై విద్యార్థుల ప్రతిభనుచాటింది.తెలంగాణ ఆదర్శ పాఠశాల నెల్లికు దురు విద్యార్థి సింగరం లాలస 68.83 సగటు మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిందని అన్నా రు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, మెరుగైన ఫలితాలు సాధిం చిన పాఠశాలల బోధనా పద్ధతులను అభినం దించడం, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించడం మండల విద్యాశాఖ ప్రధాన లక్ష్యాలు అని, ఈ క్రమంలో ఉపాధ్యా యులు, ప్రధానో పాధ్యా యులు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు కృషిచేయాలని,విద్యార్థులలోని ప్రతిభను వెలికితీస్తూ, నిరంతర అభ్యసనానికి ప్రోత్సాహం అందించడం ద్వారా రాబోయే పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాల నిఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఇనుగుర్తివిద్యార్థులు

టెన్నిస్ గట్కా పోటీలకు ఎంపికైన ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

70వ రాష్ట్రస్థాయి పోటీలకు 5గురు ఎంపిక




**ఇనుగుర్తి,అక్టోబర్ 9( ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయి ఎన్ జి ఎఫ్ టెన్నిస్ మరియు గట్కా పోటీలకు ఇనుగుర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం అమ్మ యాకయ్య తెలిపారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలు జెఎన్ఎస్ స్టేడియంలో జరగగా అందులో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఇనుగుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి నుండి టెన్నిస్ అండర్ 17 విభాగంలో సంఘం రాజు, మొరపోజు చైతన్య, రిషి,టెన్నిస్ అండర్ 14 విభాగంలో హర్షవర్ధన్, గట్కా అండర్ 17 విభాగంలో అజయ్,సాత్విక్ ఎంపికయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 13 నుండి15 తేదీల్లో జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తాళ్ల ప్రణయ్ ను పాఠశాల హెచ్ఎం అమ్మ యాకయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# కోటియా నాయక్ కుటుంబానికి పట్టణ అధ్యక్షుడు రాంలాల్ పరామర్శ..

మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి..

కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన నాయకులు..



మరిపెడ,అక్టోబర్ 09(ప్రజాజ్యోతి) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బొత్తల తండాకు చెందిన కోటియా నాయక్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మరిపెడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పానుగోత్ రాంలాల్ శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి కోటియా నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతురాలి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ,వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట 5వ వార్డు బోడ రవి,6వ వార్డు అధ్యక్షుడు బోడ రమేష్,నాయకులు సయ్యద్ సర్వర్ భాయ్,మోతిలాల్,గడ్డం నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రీ ప్రైమరీ ఉద్యోగ నియామక ప్రక్రియ

ముగ్గురు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూ



**ఖానాపురం, అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలంలోని పలు గ్రామాల పాఠశాలలోని ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుదారుల ఇంటర్వ్యూ ప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో అద్వైత ఆధ్వర్యంలో ఎంఈఓ వెంకట్రాం, హెడ్మాస్టర్ కుమారస్వామి తో పాటు నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొత్తం 42 ఇన్స్ట్రక్టర్ దరఖాస్తుదారులకు 36 మంది , ఆయా పోస్టులు 17 కు గాను 16 మంది హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలకు అనుగుణంగా వివిధ అంశాలను పరిగణించి ఇంటర్వ్యూ నిర్వహించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

# 6 టివి రిపోర్టర్ తిప్పారపు ఉపేందర్‌కు అరుదైన గౌరవం



**జనగామ, అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పీపుల్ మీడియా పాయింట్ న్యూస్ ఛానల్ రెండో వార్షికోత్సవ వేడుకల్లో 6టివి జనగామ జిల్లా రిపోర్టర్ తిప్పారపు ఉపేందర్ పురస్కారం-2026 అందుకుని ఘన సత్కారం పొందారు. పీపుల్ మీడియా పాయింట్ పురస్కారం-2026 అందుకున్న తొలి 6టివి రిపోర్టర్‌గా గుర్తింపు పొందారు. 6టివి రిపోర్టర్ తిప్పారపు ఉపేందర్‌కు ఇలాంటి పురస్కారం అందడం ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. జర్నలిజం రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నిర్వాహకులు శాలువాతో సత్కరించి అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బాబు మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# నెహ్రూపార్క్ డీసీపీ ఆఫీస్ ఎదురుగా సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సంప్రదాయ దుస్తుల్లో సందడి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



**జనగామ, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలో నెహ్రూపార్క్ దగ్గర డీసీపీ ఆఫీస్ ఎదురుగా సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటుతూ, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మశ్రీ దేవి, ప్రిన్సిపాల్ బాసాని శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

# జాతీయ క్రీడల పోటీలకు ఎంపికైన ఎక్సైజ్ శాఖ ఉద్యోగి

రాష్ట్రస్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రథమ స్థానంఅధికారుల అభినందనలు



**జనగామ, అక్టోబర్ 09 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో జనగామ ఎక్సైజ్ శాఖ ఉద్యోగి జి. శ్రీనివాస్ ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ఈ ఘనత సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో జనగామ ఎక్సైజ్ స్టేషన్ ఎన్‌హెచ్‌బీఆర్‌జీ. శ్రీనివాసరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి.యూసఫ్‌తో పాటు సిబ్బంది జె. నర్సిరెడ్డి, రామనందన్ రెడ్డి అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పెద్దవంగర పాఠశాల విద్యార్థులు ఎంపిక



**పెద్దవంగర, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి)** :స్థానిక మండల కేంద్రంలోని పెద్దవంగర ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హైస్కూల్) విద్యార్థులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బుదారపు శ్రీనివాస్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు కంచర్ల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత అక్టోబర్ 2వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కన్నె భరత్ కుమార్ ప్రథమ స్థానాన్ని, అలాగే శ్రీరామ్ కార్తీక్ ట్రయాథ్లాన్ పోటీలలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 11, 12వ తేదీలలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో వీరిద్దరూ పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికై పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించాలని వారు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

# పత్తి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిసిఐ కొనుగోళ్లు చేపట్టాలి:

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్.**

**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09**
కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టే పత్తి కొనుగోళ్ల ప్రక్రియపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ అధ్యక్షతన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే కొనుగోలు సీజన్‌లో పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, జిన్నింగ్ మిల్లు యజమానులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైతులు తాము పండించిన పత్తిని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఈ సంవత్సరానికి గాను ప్రభుత్వం పత్తికి క్వింటాకు 8,667 రూపాయలుగా మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు.
పత్తి రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా ముందస్తుగా డిజిటల్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని, తద్వారా సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రద్దీ లేకుండా మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.



కొనుగోలు కేంద్రాలు మరియు జిన్నింగ్ మిల్లుల వద్ద విద్యుత్ సరఫరా, తూకాల్లో పారదర్శకత, అగ్నిప్రమాద నివారణ చర్యలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో రైతులను చైతన్యపరిచి, కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, డిఎస్పీ తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, జిల్లా రవాణాశాఖ అధికారి శంకర్, ఇతర జిల్లా అధికారులు, జిన్నింగ్ మిల్ యజమానులు, కాటన్ పర్చేస్ ఆఫీసర్లు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు గౌరమ్మ ఉయ్యాలో.... పూలవనంగా మారనున్న తెలంగాణ.....

**తెలంగాణ పల్లెల్లో బతుకమ్మ పండుగ సందడి...**
**నేటినుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం......**

**( గడల శ్రీనివాస్ ) తొర్రూరు , అక్టోబర్ 9 ( ప్రజా జ్యోతి )** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ....బంగారు గౌరమ్మ ఉయ్యాలో.... నేటి నుండి తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ పాటలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా బతుకమ్మ ఆటలు, పాటలతో మారుమోగనున్నాయి. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధానంగా తెలంగాణ మహిళలకు ల్, ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ వారసత్వానికి , సాంస్కృతి , సంప్రదాయాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ కార్యక్రమంతో ఈ బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత ఘనంగా సాంప్రదాయబద్ధంగా ప్రారంభం కానున్నాయి. మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో మొదలయ్యే ఈ బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగుస్తాయి. తెలంగాణ ప్రాంతంలో మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం గత కొన్ని తరాలుగా ఆనవాయితీగా వస్తున్నది.బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు ప్రకృతిలో లభించే వివిధ రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అత్యంత సుందరంగా అలంకరిస్తారు









.శనివారం నుండి తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా గ్రామాల్లోని దేవాలయాలు, చెరువుల వద్ద మహిళలంతా పెద్ద సంఖ్యలో బతుకమ్మలు చేత పట్టుకుని బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో సందడి చేస్తారు.బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడిన అనంతరం తాము అందంగా అలంకరించి తీసుకువచ్చిన బతుకమ్మలను ఎంతో భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా చెరువుల్లో నిమజ్జనం చేసిన అనంతరం ఆనందోత్సాహాలతో ఇళ్ళకు చేరుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజులు అత్యంత ఘనంగా సంప్రదాయబద్ధంగా కొనసాగిన అనంతరం సద్దుల పండుగ వేడుకలతో తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ఘనంగా ముగుస్తాయి.

# పూల పండుగకు విద్యార్థుల కళా నీరాజనం

**బతుకమ్మ పాటలు, కోలాటాలతో బిర్లా పాఠశాలలో సందడి**

**బిర్లా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**వరంగల్ :** వరంగల్ ని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, చిన్నారుల నృత్యాలు, విద్యార్థుల కళా ప్రదర్శనలు, సంప్రదాయ ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా పాల్గొనడంతో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కళారూపాలు, నాట్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. చిన్నారులు తమ ప్రతిభను వేదికపై ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల సృజనాత్మకతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి అద్భుతమైన ప్రతీక అని అన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మన





ప్రాంతీయ గుర్తింపును చాటిచెబుతుందని అన్నారు. పాఠశాలల్లో పండుగలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు పుస్తకాల ద్వారా లభించే జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం కూడా కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు చక్కని వేదికగా నిలుస్తాయని, ఇలాంటి వేడుకలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు కళలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పాటలు, కోలాటాలు, ఆటపాటలతో వేడుకలు మరింత కళకళలాడాయి. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. పాఠశాల వేదికగా విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో బతుకమ్మ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు చైర్మన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారి ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శనలు చేయడానికి ప్రేరణ లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయాల పరిమళాన్ని విద్యార్థుల కళా ప్రదర్శనలతో మేళవించిన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి. సంస్కృతిని గౌరవిస్తూ, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## అంగన్ మిలన్ సేవా"బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్



**శేరిలింగంపల్లి** : మదినగూడ డివిజన్ లో, మండల ప్రజా పరిషత్ "అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్ – 2026, సందర్భంగా,ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకొని, మదినగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వై రాజు యాదవ్ ఆధ్వర్యంలో, గంగారం గ్రామం అంగన్వాడీ,కేంద్రంలో,"అంగన్ మిలన్ సేవా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అంగన్వాడీ కేంద్రన్నీ సందర్శించి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ గురించి చర్చించి, అనంతరం అంగన్వాడీ సిబ్బందిని, శాలువాతో సత్కరించి, పిల్లలకు పండ్లు,బిస్కెట్లు మరియు ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది,ముఖ్య అతిథిగా, డాక్టర్ అజిత్ సేనాపతి బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మేరీ మేడంగారు మరియు సీనియర్ నాయకులు దేవల్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ రమణయ్య సత్యనారాయణ రాజు ఓబీసీ మోర్చా సురేష్ కుర్మ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఓబిసి మోర్చా కార్యదర్శి రామ్ రెడ్డి రామ్మోహన్ శేఖర్ ముదిరాజు అశోక్ ముదిరాజ్ స్వామి నరసింహ యాదవ్ రాజు ముదిరాజ్ దేవేందర్ దేవేందర్ రావు పాలెం శ్రీనివాస్ యాదవ్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనరు.

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి.

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ - కొత్వాల.**



ఖమ్మం-నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్ యువకులు తమ సమస్యలను శాసనమండలిలో వినిపించేందుకు ప్రతి ఒక పట్టభద్రుడి భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేయించుకోవాలని అన్నారు. నిర్ణీత గడువు లోగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేయించుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కొత్వాల అన్నారు. పట్టభద్రుల ఆశయాలను శాసనమండలిలో బలంగా వినిపించే అవకాశం కాంగ్రెస్ అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు విధిగా పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించేలా కృషి చేయాలి - కొత్వాల ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రుల ఓట్లు విధిగా నమోదు చేయించేలా కృషి చేయాలని కొత్వాల పిలుపు నిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త (గ్రాడ్యుయేట్) తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు తమకు తెలిసిన వారి ఓట్లు కూడా నమోదు చేయించేలా కృషి చేయాలని కొత్వాల కోరారు.

## నార్కెట్‌పల్లి ఎస్ఐ బంగారం రికవరీ వివాదం - ఎస్ఐ పై వేటు



**నల్గొండ :** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న బంగారం రికవరీలో కొంత బంగారం పక్కదారి పట్టిందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఆరోపణల నేపథ్యంలో నార్కెట్‌పల్లి ఎస్ఐ ని జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంలో మరో అధికారిపై కూడా ఆరోపణలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఆ అధికారిపై చర్యలు లేకపోవడంపై పోలీస్ శాఖలో విమర్శలు వినిపిస్తున్నాయి.

## బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక..బతుకమ్మ కు అధికారిక ఘనత తెచ్చిన కేసీఆర్...

**ప్రజలందరికీ బతుకమ్మ, శరన్నవరాత్రుల శుభాకాంక్షలు..మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట :** మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికారికంగా నిర్వహింకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.